జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ శనివారం 25 జనవరి 2025 సంపుటి : 17 సంచిక : 269 పేజీలు : 12 వెల: రూ.5

RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### వంద శాతం క్వాలిటీ నిర్మాణం చేశాం

- 2019లోనే లోపాలను గుర్తించాం
- అప్పుడే సమస్యను పరిష్కరించి ఉంటే మేడిగడ్డ ఆనకట్టకు ఇంత ప్రమాదం వాటిల్లేది కాదు
- నీరు నిల్వ చేసిన మొదటి సీజన్ తరువాతే మేడిగడ్డ ఆనకట్టలో సమస్యలు

2

### మద్యం ప్రియులకు షాకింగ్ న్యూస్

- ఇకపై ఆ ప్రాంతాల్లో లిక్కర్ బంద్..!
- మధ్యప్రదేశ్‌లోని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ప్రభుత్వం కీలక నిర్ణయం
- రాష్ట్రంలోని 17 ముఖ్య నగరాల్లో మద్య నిషేధాన్ని విధిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటన

2



## త్రిముఖ పోరులో గెలుపెవరిదో?

- దిల్లీ ఎన్నికల్లో దళిత ఓట్లు చీలిపోయే అవకాశం!
- దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కీలకంగా దళిత ఓటర్లు
- ఓటర్లను ఆకర్షించేందుకు మూడు పార్టీలు పోటీపడి మరీ హామీలు
- ఆప్ సర్కార్‌పై అసంతృప్తి.. కాంగ్రెస్ ఆలస్యం!

2




ప్రజాదరణ తగ్గినా ఆప్‌కే మద్దతు

## పేద ప్రజలకు నిరాశ!

ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న వారికి బ్యాడ్‌న్యూస్

- లబ్ధిదారుల ఎంపిక మరింత ఆలస్యం!
- ఈ నెల 26న లాంఛనంగానే పథకం ప్రారంభం
- ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గ్రామసభల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం పెద్ద ఎత్తున దరఖాస్తులు
- గ్రామసభల్లో భారీగా దరఖాస్తులు వస్తున్న నేపథ్యంలో పూర్తిస్థాయి లబ్ధిదారుల ఎంపిక మరింత సమయం పట్టే అవకాశం
- దరఖాస్తులు ఇచ్చినా, సర్వేయర్లు ఎవరూ రావడం లేదని పలుచోట్ల లబ్ధిదారులు ఫిర్యాదులు



ప్రజా జ్యోతి హైదరాబాద్

ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న పేద ప్రజలకు మరోసారి నిరాశ తప్పేలా లేదు!. ఎందుకంటే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను ప్రకటించడానికి మరింత సమయం పట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు జరుగుతున్న గ్రామసభల్లో అర్హుల జాబితాను మాత్రమే ప్రకటిస్తున్నారు. అసలైన లబ్ధిదారుల జాబితాను ఇంకా ప్రకటించడం లేదు. ఈ నెల 26న ప్రభుత్వం ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించి, ఆ తర్వాత కొంత సమయం తీసుకొని పూర్తిస్థాయి లబ్ధిదారుల జాబితాను ప్రకటించాలని భావిస్తోంది. ఇందులో నియోజకవర్గానికి 3500 ఇళ్లను ప్రకటించనుంది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న గ్రామసభల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం పెద్ద ఎత్తున దరఖాస్తులు వస్తున్నాయి. వీటి గురించే ఇప్పటి వరకు సుమారు 8 లక్షల అర్జీలు - మిగతా2లో

## కేపీహెచ్‌బీ సరికొత్త రికార్డ్

వేలంపాటలో గజం రూ.లక్షా 85 వేలు

- కేపీహెచ్‌బీ ఖాళీ స్థలాల వేలం పాట
- గజం రూ.లక్షా 85వేలు పలికిన ధర
- వేలం పాట దక్కినవారికి ప్లాట్లు కేటాయించకూడదని హైకోర్టు ఆదేశం

2





## కామన్ సెన్స్ ఉందా?

- మహిళా కలెక్టర్‌పై మంత్రి పొంగులేటి సీరియస్
- కలెక్టర్ పమేలా సత్పతిపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి పొంగులేటి
- మంత్రుల పర్యటన సందర్భంగా చేసిన ఏర్పాట్లపై అసహనం

2లో

## అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ ఓడించింది

- ఎన్టీఆర్ రాజకీయాల్లో పెనుమార్పులు తెచ్చారు
- ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు తెచ్చారన్న కేంద్రమంత్రి
- బీహార్‌లో కర్పూరీ ఠాకూర్ అద్భుతమైన పాలన అందించారు
- తెలంగాణ కంపెనీలనే దావోస్ కి తీసుకెళ్లి ఒప్పందాలు చేసుకున్నారు
- ఒప్పందాలు పేపర్లకే పరిమితం కాకూడదు
- క్షేత్ర స్థాయిలో పనులు ప్రారంభం కావాలని వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వం పారిశ్రామికవేత్తలను వేధిస్తోంది



ప్రజా జ్యోతి హైదరాబాద్

స్వర్గీయ నందమూరి తారక రామారావు రాష్ట్రంలో రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకువచ్చారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకు వచ్చి, చివరి వ్యక్తికి కూడా ఈ పథకాలు అందేలా చూశాడని కొనియాడారు. బీహార్ మొదటి కాంగ్రెస్సేతర సీఎం కర్పూరీ ఠాకూర్ కూడా ప్రజలకు అద్భుతమైన పాలన అందించా రని ప్రశంసించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల అభ్యున్నతికి ఆయన ఎంతో కృషి చేశారన్నారు. కర్పూరీ ఠాకూర్ విద్యార్థి - మిగతా2లో



## మంత్రి ఉత్తమ్‌కు తప్పిన ప్రమాదం

- జాన్ పహాడ్ ఉర్సు ఉత్సవాలకు వెళుతుండగా యాక్సిడెంట్
- మంత్రి కాన్వాయ్ లో ఒకదానికొకటి ఢీ కొన్న వాహనాలు
- ఉత్తమ్‌కు మంత్రి కోమటి రెడ్డి ఫోన్ కాల్

2లో

## ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలి

అలకనంద 'కిడ్నీ రాకెట్' ఘటన... మంత్రి దామోదర కీలక నిర్ణయం

## పార్టీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం

కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారన్న అంశంపై కూడా కమిటీ అధ్యయనం చేస్తుంది
కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కొంత సమస్య ఉంది
ఏ పార్టీ వాళ్ళు అని తాము చూడడం లేదని.. పెద్దవాళ్ళకి పథకాలు ఇస్తున్నాం

- కాంగ్రెస్ ఉంటేనే పెట్టుబడులు వస్తాయని మరోసారి నిరూపితమైంది
- ఆ పెట్టుబడుల ద్వారా 75 వేల వరకు ఉద్యోగాలు: టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- గత పదేళ్లలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదు
- బీఆర్ఎస్ ఆత్మపరిశీలన చేసుకోవాలి
- ప్రజలను మభ్యపెట్టడం, ఆచరణ సాధ్యం కాని హామీలివ్వడమే బీఆర్ఎస్ పని అని మండిపాటు



ప్రజా జ్యోతి హైదరాబాద్

"కేసీఆర్ ఫోటోను పెట్టుకుంటా.. నాకు ఇష్టమైతేనే రేవంత్ రెడ్డి ఫోటో పెడతా " అంటూ పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సీరియస్ అయ్యారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... గూడెం మహిపాల్ రెడ్డి మాటలను తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలపై కమిటీ రిపోర్ట్ ఇస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కొంత సమస్య ఉందని.. కమిటీ వేశామని.. కమిటీ అన్ని విషయాలపై అధ్యయనం చేస్తుందని పీసీసీ చీఫ్ చెప్పారు. కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారన్న అంశంపై కూడా కమిటీ అధ్యయనం చేస్తుందని చెప్పారు. పార్టీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. గతంలో ఎమ్మెల్యేల - మిగతా2లో

# త్రిముఖ పోరులో గెలుపెవరిదో?

దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్), భారతీయ జనతా పార్టీ (బీజేపీ), కాంగ్రెస్ హోరాహోరీగా తలపడుతున్నాయి. ఓటర్లను ఆకర్షించేందుకు మూడు పార్టీలు పోటీపడి మరీ హామీలు ఇస్తున్నాయి. ఎన్నికల్లో కీలకంగా మారే దళిత ఓటర్లపై మూడు పార్టీలు దృష్టి సారించాయి. అయితే, ఈ ఎన్నికల్లో దళితుల ఓట్లు 3 పార్టీల మధ్య చీలే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

**ఆప్ సర్కార్‌పై అసంతృప్తి!**

అసెంబ్లీ ఎన్నికల్లో 12 ఎస్సీ రిజర్వుడ్ సీట్లు, మెజారిటీ దళిత ఓట్లు ఉన్న 30 నియోజకవర్గాలు గెలుపులో కీలకంగా మారుతున్నాయి. దిల్లీలో వరుసగా మూడోసారి అధికారాన్ని చేపట్టాలని చూస్తున్న ఆప్? అధినేత కేజ్రీవాల్ గత ఎన్నికల్లో దళితుల మద్దతు పొందారు. అయితే వారి జీవితాల్లో పెద్దగా మార్పు లేకపోవడం వల్ల అప్? సర్కార్?పై అసంతృప్తిగా వ్యక్తం చేస్తున్నట్లు నిపుణులు అంటున్నారు. అందుకే ఈ ఎన్నికల్లో ఆప్?కు దళితుల మద్దతు తగ్గే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకుడు, సబాల్టర్న్ మీడియా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ కుశ్ అంబేడ్కర్?వాదీ పేర్కొన్నారు. ఇక బీజేపీ 2015, 2020 జరిగిన దిల్లీ శాసనసభ ఎన్నికల్లో 12 ఎస్?సీ రిజర్వుడ్ నియోజకవర్గాలలో కనీసం ఖాతా తెరవలేకపోయింది. అంతకుముందు జరిగిన ఎన్నికల్లోనూ 2-3 సీట్లతోనే సరిపెట్టుకుంది. దీంతో ఈసారైనా గెలవాలని ప్రణాళిలను సిద్ధం చేస్తోంది. దళితులను ఆకర్షించేందుకు అనేక వ్యూహాలను రచిస్తోంది. వారి కోసం హామీలను ప్రకటిస్తోంది. వాటిని ఓటర్లలోకి తీసుకెళ్లేందుకు దళిత మెజారిటీ నియోజకవర్గాల్లో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోంది. గత కొన్ని నెలలుగా దళితుల ఓట్లను ఆకర్షించేందుకు బీజేపీ ఎస్?సీ మోర్చా అక్కడ ముమ్మరంగా పనిచేస్తోంది.

**కాంగ్రెస్ ఆలస్యం!**

మరోవైపు ఎస్సీ నియోజకవర్గాలు తమకు కలిసి వస్తాయని కాంగ్రెస్ లెక్కలు వేస్తోంది. కానీ దళిత ఓటర్లను ఆకర్షించడంలో కాంగ్రెస్ ఆలస్యం చేస్తోందని గతేడాది ఆప్? నుంచి బయటకు వచ్చి కాంగ్రెస్?లో చేరిన మాజీ మంత్రి రాజేంద్ర పాల్ గౌతమ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ముందస్తుగా ప్రచారం ప్రారంభించి ఉంటే మరింత మద్దతు పొందేవాళ్లమని అన్నారు.

**ప్రజాదరణ తగ్గినా ఆప్‌కే మద్దతు**

నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ దళిత్ అండ్ ఆదివాసీ ఆర్గనైజేషన్ నిర్వహించిన సర్వే ప్రకారం- ఆప్?కు ప్రజాదరణ తగ్గినప్పటికీ దళిత ఓటర్లు మద్దతు ఎక్కువగానే ఉందని చెప్పింది. సర్వేలో పాల్గొన్న వారిలో 44 శాతం మంది ఆప్?కు, బీజేపీకి 32 శాతం, కాంగ్రెస్? 21 శాతం మంది ఓట్లు వేస్తారని చెప్పినట్లు పేర్కొంది. ఈ సర్వేను జనవరి 1- 15 మధ్య నిర్వహించినట్లు తెలిపింది.

# కేపీహెచ్‌బీ సరికొత్త రికార్డ్

కేపీహెచ్?బీలో పలు స్థలాలకు జరుగుతున్న వేలంపాటలో గజం ధర రికార్డు స్థాయిలో పలికింది. ఒకచోట గజానికి రూ.లక్షా 85వేల ధర పలకగా, అత్యల్పంగా రూ.లక్షా 50వేలు ధర పలికింది. ఇవాళ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు పశ్చిమ డివిజన్? పరిధిలోని పలు స్థలాలకు వేలం పాట పూర్తయింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేలంపాటలో పాల్గొనడానికి డీడీలతో కొనుగోలుదారులు పెద్ద సంఖ్యలో వచ్చారు. మొత్తం 24 స్థలాలకు వేలం నిర్వహించగా 23 స్థలాలకు వేలం పూర్తయింది.

**వేలం పాటపై హైకోర్టులో పిటిషన్**

మరోవైపు ఈ స్థలాలు విక్రయించరాదంటూ ఫేజ్-15 కాలనీ వాసులు వేసిన పిటిషన్?పై తెలంగాణ హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. పిటిషన్?పై జస్టిస్ టి.వినోద్ కుమార్ విచారణ చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లను వేలం వేస్తున్నారని పిటిషన్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. 80 ఫీట్లుగా ఉన్న రహదారిని వంద ఫీట్లు రహదారిగా మార్చేందుకు ప్రతిపాదన ఉందని, కానీ అధికారులు రహదారికి అటు ఇటువైపు ఉన్న పది ఫీట్ల స్థలాలను ప్లాట్లగా మార్చి విక్రయిస్తున్నారని న్యాయవాది రూపేందర్ వాదించారు.



**కోర్టు ప్రశ్నలు**

లేఅవుట్?లో 54.29 ఎకరాల స్థలంలో ఉందని అందులో 10శాతం గ్రీనరీ కోసం కేటాయించారా అని ప్రశ్నించారు. గ్రీనరీ కోసం కేటాయించిన స్థలాన్ని ప్లాట్లుగా విక్రయిస్తున్నారా అని అడిగారు. ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. దీనికి సమాధానమిస్తూ 10శాతం ఖాళీ స్థలాన్ని ఇప్పటికే జీహెచ్‌ఎంసీకి అప్పగించామని కోర్టుకు తెలిపారు.

**ప్లాట్లు కేటాయించొద్దు**

ఆసియాలోనే అతిపెద్ద, పాతదైన లేఅవుట్, పాతదైన లేఅవుట్ కేపీహెచ్?బీ అని ప్రశ్నించగా, అక్కడక్కడ మిగిలిన ప్లాట్లను మాత్రమే వేలం వేస్తున్నట్లు ఏడీ వివరించారు. 30 గజాల స్థలం కేవలం వ్యాపార అవసరాలకు మాత్రమే ఉపయోగపడుతుందని, అలాగే లేఅవుట్ గ్రీనరీ కోసం కేటాయించిన 10శాతం భూమి వివరాలు సమర్పించాలని ధర్మాసనం ఆదేశించింది. వేలం నిర్వహించుకోవచ్చని, కానీ ప్లాట్లు దక్కించుకున్న వాళ్లకు, తదుపరి ఆదేశాలు వచ్చేవరకు కేటాయించొద్దని తెలిపింది.

# పేద ప్రజలకు నిరాశ!

-మొదటిపేజీ తరువాయి

వచ్చాయి. వీటిని పరిశీలించిన తర్వాతే పూర్తిస్థాయి జాబితాపై దృష్టి సారించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రజా పాలనలో భాగంగా కేవలం ఇందిరమ్మ ఇళ్ల కోసం మాత్రమే మొత్తం 80.54 లక్షల దరఖాస్తులు వచ్చాయి. అయితే లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రేటర్ హైదరాబాద్ మినహా మిగతా అన్ని జిల్లాల్లో 100 శాతం యాప్ సర్వే పూర్తి అయింది. కానీ దరఖాస్తులు ఇచ్చినా, సర్వేయర్లు ఎవరూ రావడం లేదని పలుచోట్ల లబ్ధిదారులు ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ సభల్లో మళ్లీ దరఖాస్తులు తీసుకుంటున్నారు. ముఖ్యంగా 2 రోజుల క్రితం ప్రారంభమైన గ్రామ, వార్డు సభల్లో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ అర్హుల జాబితాపైనే చెదురుమదురు ఘటనలు జరిగాయి. అర్హులు కానివారిని ఎందుకు జాబితాలో చేర్చారు అంటూ అధికారులను ప్రజలు నిలదీస్తున్నారు.

**సొంత స్థలం ఉన్న వాళ్లే 13 లక్షల మంది**

రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో సొంత స్థలం ఉన్నవారికి ఇళ్లను మంజూరు చేస్తామని గతంలోనే ప్రకటించింది. అలాంటి వారు రాష్ట్రవ్యాప్తంగా 13 లక్షల మంది ఉన్నట్లు యాప్ సర్వేలో తేలింది. అయితే నియోజకవర్గాల్లో గ్రామాల వారీగా లబ్ధిదారుల ఎంపిక మాత్రం ఇంకా పూర్తి కాలేదు. ప్రస్తుతం జరుగుతున్న గ్రామ సభల్లో తమ ప్రాంతంలో ఎన్ని ఇళ్లను మంజూరు చేశారని ప్రజలు అడుగుతున్నారు. కానీ అధికారులు ఎలాంటి సమాధానం చెప్పలేకపోతున్నారు. రెండు జాబితాలకు (సొంత స్థలం ఉన్నవారు, లేనివారు) సంబంధించిన వివరాలను మండల స్థాయిలో ఎంపీడీవోలు, పురపాలికల్లో కమిషనర్ల లాగిన్‌లకు మాత్రమే పంపిస్తున్నారు.

జిల్లా అధికారులకు, హౌసింగ్ శాఖ పీడీలకు ఈ సమాచారాన్ని అందించనే లేదు. దీంతో అధికార యంత్రాంగంలో కూడా లబ్ధిదారుల ఎంపికపై ఒక స్పష్టత కొరవడింది. ఈ నేపథ్యంలో జనవరి 26వ తేదీన ఇందిరమ్మ పథకాన్ని ప్రారంభించినా, లబ్ధిదారుల పూర్తి స్థాయి జాబితా రావడానికి మాత్రం మరింత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయని హౌసింగ్ శాఖ అధికారులు చెబుతున్నారు. లబ్ధిదారుల జాబితాకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదం తప్పనిసరి అని, ఇలాంటి ప్రక్రియలన్నీ పూర్తి కావడానికి మరికొంత సమయం అవసరమని సంబంధింత వర్గాలు చెబుతున్నాయి.

# కామన్ సెన్స్ ఉందా?

కరీంనగర్‌లో మంత్రుల పర్యటన సందర్భంగా రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్ పమేలా సత్పతిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రులను నాలుగైదు సార్లు పలువురు తోసుకుంటూ వెళ్లడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. "కామన్ సెన్స్ ఉందా? వాటీజ్ దిస్ నాన్సెన్స్" అంటూ కలెక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్పీ ఎక్కడ అంటూ కలెక్టర్‌ను ప్రశ్నించారు. ఇద్దరు కేంద్రమంత్రులు, మరో ఇద్దరు రాష్ట్రమంత్రులు పర్యటన సందర్భంగా ఏం ఏర్పాట్లు చేశారని సీరియస్ అయ్యారు. కుమ్మరి వాడ పాఠశాలలో డిజిటల్ తరగతుల ప్రారంభోత్సవం సందర్భంగా ఈ సంఘటన జరిగింది. ఈ క్రమంలో మేమంటే రోజు ఏదో సర్దుకుంటామని, నలుగురు మంత్రులు ఉన్నప్పుడు కూడా అలాంటి పరిస్థితియేనా అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

# పార్టీలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తాం

-మొదటిపేజీ తరువాయి



ద్వారానే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని తెలిపారు. ఏ పార్టీ వాళ్ళు అని తాము చూడడం లేదని.. పెద్దవాళ్ళకి పథకాలు ఇస్తున్నామని వెల్లడించారు. పెట్టుబడి పెట్టడానికి అనేక కంపెనీలు వస్తాయని.. అందులో మేఘా కృష్ణారెడ్డి కంపెనీ ఒకటన్నారు. పటాన్ చెరు నియోజకవర్గంలో పాత కొత్త ఇబ్బందులు ఉన్నాయన్నారు. అలాగే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడిన అంశాలను కూడా పరిశీలిస్తున్నామన్నారు. కమిటీ పరిశీలన తర్వాత సరైన నిర్ణయం తీసుకుంటామని పీసీసీ చీఫ్ వెల్లడించారు.

**కేటీఆర్‌కు సవాల్ :** పెట్టుబడులపై ఎప్పుడంటే అప్పుడు చర్చకు సిద్ధం అంటూ మాజీ మంత్రి కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ సవాల్ విసిరారు. సీఎం దావోస్ పర్యటన తెలంగాణకు ధమాకా అన్నారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణలో ఒక చరిత్ర నెలకొందన్నారు. కాంగ్రెస్ ఉంటేనే పెట్టుబడులు వస్తాయని మరోసారి నిరూపితమైందని తెలిపారు. విదేశీ పెట్టుబడిదారులకు కాంగ్రెస్‌పై నమ్మకం ఉందన్నారు. కాంగ్రెస్ జవాబుదారీతనంపై పెట్టుబడిదారులకు నమ్మకం ఉందన్నారు. రైజింగ్ 2050 నినాదం గేమ్ చెంజర్‌గా మారిందన్నారు. తనకి తాను సుపర్ స్టార్‌గా చెప్పుకునే కేటీఆర్ పదేండ్లలో ఎన్ని పెట్టుబడులు తెచ్చారని ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్ల కాలంలో 27 వేల కోట్లు మాత్రమే పెట్టుబడులు తెచ్చారని అన్నారు. కేసీఆర్‌కు విజన్ లేకపోవడం వల్లే రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. దావోస్ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 50 వేల నుంచి 75 వేల ఉద్యోగాలు లభించే అవకాశముందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ గత పదేళ్లలో రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పెద్దగా తెచ్చిన పెట్టుబడులు లేవన్నారు. అభివృద్ధి, పెట్టుబడులపై బీఆర్ఎస్ ఓసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. దావోస్‌లో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లడం వల్ల పెట్టుబడులపై నమ్మకం కుదిరిందన్నారు. తెలంగాణ పెవిలియన్ రద్దీగా మారిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు వచ్చాయన్నారు. తమని విమర్శించే ప్రతిపక్షాలు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ప్రజలను మభ్యపెట్టడం, ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వడమే బీఆర్ఎస్ పని అని విమర్శించారు. గత ప్రభుత్వ పాలన కారణంగా నెలకు ఆరున్నర వేల కోట్ల రూపాయల వడ్డీని కడుతున్నట్లు చెప్పారు. మంచి జరుగుతుంటే ప్రశంసించడం నేర్చుకోవాలని ప్రతిపక్షానికి హితవు పలికారు.

**సేల్ డీడ్ పడిపోయినది**

సిహెచ్.గణేష్ తండ్రి వెంకట్రావు, ఆర్/ఒ హై బ్లాక్ 1వ- ప్లాట్ నెం.10, హౌసింగ్ బోర్డు, ఆదిలాబాద్. సంబంధించిన సేల్డ్ డీడ్ నెంబర్ 2759/2022 టీచర్స్ కాలనీ మార్గమధ్యలో తేదీ 20/01/2025 రోజున పడిపోయింది. ఎవరికైనా దొరికిన షో క్రింది నెంబర్ కి సంప్రదించండి.

918341834134

## మంత్రి ఉత్తమ్‌కు తప్పిన ప్రమాదం



తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. మంత్రి ప్రయాణిస్తున్న కాన్వాయ్ లో వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. దీంతో ఎనిమిది కార్ల ముందుబాగాలు దెబ్బతిన్నాయి. అయితే, ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసి మరో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కు ఫోన్ చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ నుంచి జాన్ పహాడ్ ఉర్సు ఉత్సవాలకు బయలుదేరారు. ఈ క్రమంలో గరిడేపల్లి పోలీస్ స్టేషన్ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను చూసి మంత్రి.. కారు ఆపాలని సూచించడంతో డ్రైవర్ బ్రేక్ వేశాడు. మంత్రి కారు సడెన్ గా ఆగడంతో కాన్వాయ్ లో ఉన్న మిగతా కార్లు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. దీంతో కాన్వాయ్ లోని ఎనిమిది కార్లు ముందు బాగంలో స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంతో రోడ్డుపై ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కాన్వాయ్ లో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని తెలుసుకున్న మంత్రి ఉత్తమ్ తిరిగి బయలుదేరారు. పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ఈ విషయం తెలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫోన్ చేయగా.. తనతో పాటు ఎవరికీ ఏమీ కాలేదని, అంతా బాగుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

## ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలి

హైదరాబాద్‌లోని అలకనంద ఆసుపత్రిలో వెలుగు చూసిన 'కిడ్నీ రాకెట్' కేసును తెలంగాణ ప్రభుత్వం సీఐడీకి అప్పగించింది. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. ఈ అంశాన్ని ప్రభుత్వం చాలా సీరియస్‌గా పరిగణిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ వ్యవహారంలో పూర్తిస్థాయిలో విచారణ జరపాలని, ఈ రాకెట్‌లో ఉన్న ప్రతి ఒక్కరినీ పట్టుకోవాలన్నారు. దోషులకు చట్టప్రకారం శిక్షపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. మరొకరు ఇలాంటి పని చేయాలంటేనే వణికిపోవాలన్నారు. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. ఈ వ్యవహారంలో ఆసుపత్రి చైర్మన్ సుమంత్, మరో వ్యక్తి గోపి సహా 8 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. సుమంత్, గోపిని పోలీసులు న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. సరూర్‌నగర్‌లోని అలకనంద ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి దందా సంచలనం సృష్టించింది. ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ క్రమంలోనే అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఇలాంటి వ్యవహారాలపై విచారణ కోసం కేసును సీఐడీకి అప్పగించింది.

# అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ ఓడించింది

-మొదటిపేజీ తరువాయి

దశ నుంచే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. మాతృభాషను పరిరక్షించుకునేలా హిందీ భాష ప్రోత్సాహానికి విశేష కృషి చేశారన్నారు. 70వ దశకంలో దేశంలో ఇందిరా గాంధీ పాలనకు వ్యతిరేకంగా జనతా పార్టీ ద్వారా నిశ్శబ్ద విప్లవం వచ్చిందన్నారు. ఆ ఉద్యమంలో కర్పూరీ ఠాకూర్‌ది కీలక పాత్ర అన్నారు. బీహార్‌లో మద్యపాన నిషేధం తీసుకువచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే నెహ్రూ కుటుంబం అన్నట్లుగా తయారైందని, భారతరత్న వంటి అత్యున్నత పురస్కారాలు కూడా ఆ కుటుంబానికే ఇచ్చుకున్నారని విమర్శించారు. దేశంలో నెహ్రూ కుటుంబం తప్ప మరెవరూ పాలన చేయకూడదని భావించారని, ఆ ఉద్దేశంతోనే అంబేద్కర్‌ను ఎన్నికల్లో ఓడించారని ఆరోపించారు. అంబేద్కర్ ఆలోచనలకు విరుద్ధంగా, రాజ్యాంగానికి విరుద్ధంగా కాంగ్రెస్ పాలన చేసిందని విమర్శించారు.

**తెలంగాణ కంపెనీలనే దావోస్ కి తీసుకెళ్లి ఒప్పందాలు చేసుకున్నారు: కిషన్ రెడ్డి**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. తెలంగాణ కంపెనీలనే దావోస్ కు తీసుకెళ్లి అక్కడ ఎంవోయూలు చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ విధానం తనకు ఏమీ అర్థం కాలేదని అన్నారు. విదేశాలు, ఇతర రాష్ట్రాల నుంచి పెట్టుబడులు రావాలని చెప్పారు. దావోస్ లో చేసుకున్న ఒప్పందాలు కేవలం పేపర్లకే పరిమితం కాకూడదని... క్షేత్ర స్థాయిలో పనులు ప్రారంభం కావాలని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొందరు వ్యాపారవేత్తలపై పక్షపాతం చూపిందని... ఈ ప్రభుత్వం అందరినీ వేధిస్తోందని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వేధించని పారిశ్రామికవేత్త ఒక్కరు కూడా లేరని అన్నారు. మరోవైపు, దావోస్ పర్యటనను ముగించుకున్న సీఎం రేవంత్ రెడ్డి ఈ ఉదయం హైదరాబాద్ కు చేరుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల్లో మేఘా కంపెనీ ఒప్పందం కూడా ఉండటం విమర్శలకు దారితీసింది.

# వంద శాతం క్వాలిటీ నిర్మాణం చేశాం

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలపై కమిషన్ శుక్రవారం చేపట్టిన విచారణ ముగిసింది. విచారణకు హాజరైన ఎల్ అండ్ టీ ప్రతినిధులు కీలక విషయాలను వెల్లడించారు. ఎల్ అండ్ టీ ప్రాజెక్టు డైరెక్టర్ రామకృష్ణ రాజు, వైస్ చైర్మన్ సురేష్, రజినీష్.. కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. ప్రాజెక్టు నిర్మాణం, నాణ్యత, బ్లాక్ సెవెన్ కుంగుబాటుపై కమిషన్ వరుస ప్రశ్నలు సంధించగా.. ఎల్ అండ్ టీ ప్రతినిధులు కీలక విషయాలను బహిర్గతం చేశారు. నిర్మాణంలో నాణ్యత పాటించారా అని కమిషన్ ప్రశ్నించగా.. వంద శాతం క్వాలిటీ నిర్మాణం చేశామని ఎల్ అండ్ టి ప్రతినిధులు సమాధానమిచ్చారు. నీటిపారుదల శాఖ ఇచ్చిన డిజైన్స్, డ్రాయింగ్స్ ప్రకారమే మేడిగడ్డ ఆనకట్ట నిర్మించామన్నారు. డిజైన్‌లో అంచనా వేసిన ప్రవాహ వేగం కంటే ఎక్కువగా ఉన్నందునే ఆనకట్ట దిగువన అప్రాన్, సీసీ బ్లాకులు దెబ్బతిన్నాయని ప్రతినిధులు తెలిపారు. ఈ కారణంగానే ప్రాజెక్టు బ్లాకులు కుంగినట్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. నీరు నిల్వ చేసిన మొదటి సీజన్ తరువాతే మేడిగడ్డ ఆనకట్టలో సమస్యలు తలెత్తాయని ఎల్ అండ్ టీ ప్రతినిధులు.. కమిషన్‌కు తెలిపారు. సమస్యలు పరిష్కరించేందుకు తగిన డిజైన్స్ ఇవ్వాలని నీటిపారుదల శాఖను కోరామన్నారు. నాలుగేళ్లు అయినా నీటిపారుదల శాఖ నుంచి ఎలాంటి స్పందన రాలేదన్నారు. 2019 లోనే లోపాలను పరిష్కరించి ఉంటే మేడిగడ్డ ఆనకట్టకు ఇంత ప్రమాదం వాటిల్లేది కాదని ఎల్ అండ్ ప్రతినిధులు చెప్పారు. ప్రారంభం నుంచి కుంగే వరకు ఆనకట్ట ఎప్పుడూ ఖాళీగా లేదని పేర్కొన్నారు. సమస్యలు కొనసాగుతూనే వచ్చి ఆ ప్రభావం ఏడో బ్లాక్‌పై పడి ఉండవచ్చన్న ఎల్ అండ్ టి ప్రతినిధులు చెప్పారు. ఇక మేడిగడ్డ ఆనకట్ట నిర్మాణంలో ఎలాంటి సబ్ కాంట్రాక్టులు ఇవ్వలేదని ఎల్ అండ్ టీ ప్రతినిధులు.. కాళేశ్వరం కమిషన్‌కు తెలిపారు. కాఫర్ డ్యామ్‌కి సంబంధించి ఎలాంటి అనదపు డబ్బులు ప్రభుత్వం చెల్లించలేదన్నారు. ఆనకట్ట పూర్తి అయినట్లు ధృవీకరణ పత్రం కూడా ఇచ్చారని.. డిఫెక్ట్ లయబిలిటీ గడువు కూడా పూర్తి అయ్యిందని ఎల్ అండ్ టీ ప్రతినిధులు తెలిపారు. అయితే, కుంగిన బ్లాక్‌ను రిపేర్ చేయొచ్చా అని కమిషన్ ప్రశ్నించగా.. విభిన్న సమాధానాలు చెప్పారు ఎల్ అండ్ టి ప్రతినిధులు.

## మద్యం ప్రియులకు షాకింగ్ న్యూస్

మధ్యప్రదేశ్‌లో మద్య నిషేధం మొదటి నుండి పెద్ద సమస్యగా మారింది. దీనిపై అధికార పక్షంతోపాటు ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. 2023లో రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మద్య నిషేధం అంశం హాట్ టాపిక్‌గా మారింది. ఎన్నికలు ముగిసిన ఒక సంవత్సరం తర్వాత, రాష్ట్రంలోని మోహన్ యాదవ్ ప్రభుత్వం శుక్రవారం(జనవరి 24) రాష్ట్రంలోని 17 ప్రధాన నగరాల్లో మొదటి దశలో మద్యాన్ని నిషేధించాలని నిర్ణయించింది. ఇందులో ఉజ్జయిని మున్సిపల్ కార్పొరేషన్ కూడా ఉంది. ప్రభుత్వ నిర్ణయాన్ని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ వివరిస్తూ, రాష్ట్రాన్ని మద్య నిషేధ రాష్ట్రంగా మార్చేందుకు తొలి అడుగుపడిందన్నారు. ఇందులో భాగంగా తొలుత 17 మతపరమైన పట్టణాలలో మద్యం దుకాణాలను మూసివేస్తున్నట్లు సీఎం మోహన్ యాదవ్ ప్రకటించారు. మునిసిపల్ కార్పొరేషన్ ఉజ్జయినితో పాటు, మునిసిపల్ కార్పొరేషన్ మెహర్, డాటియా, పన్నా, మాండ్లా, ముల్తాయ్, మందసౌర్, నగర పంచాయతీ ఓర్చా, చిత్రకూట్, అమర్‌కంటక్, మహేశ్వర్, ఓంకారేశ్వర్, మండలేశ్వర్ వంటి నగరాల్లో మద్యం దుకాణాలు మూసివేయనున్నట్లు సీఎం చెప్పారు. గ్రామ పంచాయతీలో సల్కాన్‌పూర్, బండక్‌పూర్, కుందల్‌పూర్, బర్మన్ కాలా, లింగ, బర్మన్ ఖుర్ద్ గ్రామాల్లో మద్య నిషేధం విధిస్తున్నట్లు సీఎం మోహన్ యాదవ్ స్పష్టం చేశారు.



# పేరుకే ఆర్ఎంపి - వైద్యం మాత్రం యం డి లెవెల్ లో!!

- అర్హత లేకున్నా అన్ని రకాల వైద్యం.
- వైద్య నారాయణో హరి అంటారు.
- వైద్యుని దేవుడితో పోలుస్తారు, అలాంటి వైద్య
- వృత్తికి కొందరు రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్లు
- ( ఆర్ఎంపీలు) మచ్చ తెస్తున్నారు




**మామడ జనవరి 24 ప్రజా జ్యోతి :** ప్రథమ చికిత్స చేయాల్సిన ఆర్ఎంపీ ల్లో కొందరు డాక్టర్ల అవతారమెత్తి ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని అడ్డంగా దోచుకుంటున్నారు. అనుమతి లేకుండా ఎక్కడపడితే అక్కడ ఇష్ట రాజ్యాంగా క్లినిక్లను నిర్వహిస్తున్నారు. పరిధిని మించి వైద్యం చేస్తున్న కొందరి వల్ల నిజాయితీతో ప్రాథమిక వైద్యం చేసే వాళ్లకు ఇబ్బంది వస్తుంది. జిల్లాల్లో సుమారు 3000 మందికి పైగా ఆర్ఎంపీలు ఉన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాల్సి ఉంటుంది. జ్వరం వస్తే మాత్రలు మాత్రమే ఇవ్వాలి. రోగి పరిస్థితి మరీ బాగా లేకపోతే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలని సూచించాలి. ఆస్పత్రికి రోగిని తరలించే లోగా పరిస్థితిని అదుపులో ఉంచడానికి ప్రాథమిక వైద్యం నిబంధనలకు లోబడి చేయాలి. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న క్లినిక్ లుఅనుమతులు లేకుండా నిర్వహిస్తున్న క్లినిక్ లకు ఇలాంటి పేరు పెట్టకూడదు. తన పేరు ముందు "డాక్టర్" అని రాసుకోవడానికి వీలు లేదు. ముఖ్యంగా కట్టుకట్టడం, సిలైన్లు ఎక్కించడం, ఇంజక్షన్లు వేయడం వంటివి చేయకూడదు.

గర్భిణీలు బాలింతలు, చిన్నపిల్లలకు చికిత్స అందించకూడదు, మధుమేహం రక్త పరీక్షలతో పాటు స్కానింగ్ తీసుకోవాలని రోగులకు ఎలాంటి సిఫారసు చేయకూడదు. అయితే వీటన్నింటికీ విరుద్ధంగా ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని అడ్డంగా దోచుకుంటున్నారు ఇటీవల కాలంలో పోన్కల్ గ్రామంలో డ్రగ్ ఇన్ఫెక్షన్ ద్వారా వేరు వేరు రెండు కుటుంబాల్లో ఇద్దరు వ్యక్తులు మరణించడం జరిగింది తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలి జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీలు ఎక్కడైనా క్లినిక్లు నిర్వహిస్తే సహించకుండా, ప్రాథమిక చికిత్సకు బదులు శాస్త్ర చికిత్సలు నిర్వహించిన తనిఖీలు చేసి మూసివేసేందుకు చర్యలు తీసుకోవాలి.

# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం.



**బెల్లంపల్లి, జనవరి 24(ప్రజాజ్యోతి) :** కంటికి రూపం ఇంటికి దీపం మమతకు అపురూపం నిండు గుండెకు ఆడపిల్లే మని రూపం సమాజానికి వెలుగు ఆడపిల్ల అని మాదారం ఎస్సై సౌజన్య అన్నారు శుక్రవారం రోజున వాసవి క్లబ్ ఆధ్వర్యంలో తాండూర్ మండల కేంద్రంలోని తంగళ్ళపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాలికల హక్కులు విద్య

ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పిస్తూ సమాజంలో బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలు, మూసధోరణలు, మూఢన మ్మకాలు, మూసపద్ధతులను సవాలు చేస్తూ జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని 2025 వచ్చినా ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఆడపిల్లలపై వివక్ష ఉందని చదువు ఉద్యోగం పెళ్లి విషయంలో వారిని వెనక్కి లాగేస్తున్నవారు కూడా ఉన్నారని ముఖ్యంగా లింగ వివక్ష బాల్య వివాహాలు సమస్యలను పరిష్కరించడానికి బాలికలకు అవసరమైన మద్దతు కల్పించడంపై దృష్టి పెట్టడమే ఈ జాతీయ దినోత్సవ ప్రాముఖ్యతని అని అన్నారు ఈ సందర్భంగా పిల్లలకు బాలిక దినోత్సవం సందర్భంగా పాటల పోటీలు వ్యక్తిత్వ పోటీలు నిర్వహించారు ఈ యొక్క పోటీల్లో పాల్గొన్న వారందరికీ జనవరి 26 రోజున బహుమతులు ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వి 107 ఏ జిల్లా కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ కేశెట్టి సంతోష్ కుమార్ వాసవి క్లబ్ తాండూర్ అధ్యక్షులు మైలారపు మధుసూదన్ కార్యదర్శి కాసానగొట్టు మని కృష్ణ కోశాధికారి రాచకొండ మహేష్ మాజీ అధ్యక్షులు కాసం భాస్కర్ గందె వెంకటరమణ పాఠశాల ఉపాధ్యాయులు ప్రకాష్ అరుణ నరేందర్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మేమున్నాం అని దైర్యం చెప్పిన స్నేహితులు



## స్నేహనానికి నిర్వచనం వీళ్ళ గొప్పతనం

## స్నేహితురాలు చనిపోయిన వారి కుటుంబానికి ఆర్థిక సహాయం

**బెల్లంపల్లి, జనవరి 24(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా: బెల్లంపల్లి నియోజకవర్గంలో తాండూర్ మండలంలో ఇటీవల అనారోగ్యం మరణించిన రజిత అనే సింగరేణి హై స్కూల్ పదోవ తరగతి 2001-2002 సంవత్సరానికి చెందిన స్నేహితులు అందరు కలిసి రజిత స్నేహితురాలుకు ఇటీవల అనారోగ్యం చనిపోయినందుకు స్నేహితులు అందరు కలిసి ఆమే కూతురు అయినా సాయి చందన కు 50 వేలు ఆర్థిక సహాయం అందించారు ఆ అమ్మయి పేరున ఎస్ బి ఐ బ్యాంకు లొ ఫిక్సడ్ చేసి అమ్మయికి బండ్ రూపకంగా అందించారు ఈ కార్యక్రమంలో 2001 మరియు 2002 చెందిన స్నేహితులు మరియు బ్యాంకు మేనేజర్ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలిసిన ఎన్నికల సాధన కమిటీ..



**మందమర్రి , జనవరి 24 ( ప్రజాజ్యోతి ) :**మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి, అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ బృందం. మున్సిపల్ ఎన్నికలు జరిపించాలని, పాలకవర్గం ఏర్పడే విధంగా చొరవ చూపాలని సాధన కమిటీ సభ్యులు కేంద్ర మంత్రితో పాటుగా ఎంపీకి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీ పెద్దల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సాధన కమిటీ కన్వీనర్ అందుగుల శ్రీనివాస్, కో కన్వీనర్ మేడిపల్లి సంపత్, దీవి దీక్షితులు, బండారి సూరిబాబు, మాయా రమేష్, కొంగల తిరుపతి రెడ్డి, ఓ రాజశేఖర్, మద్ది శంకర్, సంజీవరావు, ఆర్ వెంకన్న, ఈశ్వర్, ఓ రాయమల్లు, అఖిలేష్ పాండే, మాయ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# భీమారం పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులచే రోడ్డు భద్రత, నియమాలపై ప్రజలకు అవగాహన ర్యాలీ






## జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు

**బెల్లంపల్లి, జనవరి 24(ప్రజాజ్యోతి) :** రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మంచిర్యాల జోన్ భీమారం ఎస్సై శ్వేత ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా స్థానిక జడ్పీ ఎస్ఎస్ పాఠశాల విద్యార్థులచే రోడ్డు భద్రత ట్రాఫిక్ రూల్స్ పై ప్రజలకు అవగాహన కల్పించడానికి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇట్టి ర్యాలీకి జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీ ప్రారంభించడం జరిగింది.ఇట్టి ర్యాలీ జ జడ్పీహెచ్ఎస్ స్కూల్ నుండి బస్టాండ్ ఏరియా నుండి అవడం ఎక్స్ రోడ్ వరకు నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థినీ విద్యార్థులు తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించేలాగా, మరియు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ డ్రైవింగ్ చేసేలా చూడాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయం లో ఇన్సూరెన్స్ వర్తించదు కాబట్టి ఇన్సూరెన్స్ గడువు ముగియక ముందే దానిని రినివల్ చేసుకోవాలని సూచించారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఏసీపీ వెంకటేశ్వర్ తెలిపారు. పోలీస్ జరిమానాలు అనేవి వాహనదారులకు ఒక హెచ్చరిక లాంటిదని కాబట్టి వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఈ సందర్భంగా ఏసీపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఏసిపి వేంకటేశ్వర్లు , ఎస్ఐ శ్వేత, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మాచర్ల, ఆనంద్ పాల్, కానిస్టేబుల్ కిరణ్, నసీర్, రవళి, స్రవంతి, హెూం గార్డ్ లాస్మయ్య, మరియు పాఠశాల ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# రేపుటి భవిష్యత్తు కోసం బాలికలను కాపాడుకుందాం

## - జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి





**నస్పూర్ కలెక్టరేట్, జనవరి 24 (ప్రజాజ్యోతి):** రేపటి భవిష్యత్తు కోసం బాలికలను కాపాడుకుందామని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి అన్నారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మహిళ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భేటి బచావో - భేటి పడావో దశాబ్ది ఉత్సవాలలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ఖాన్, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్ లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ బాలిక రక్షణ కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన భేటీ బచావో - భేటీ పడావో కార్యక్రమం 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆడపిల్లలను బతికించుకుందామని, వారిని చదివించుకుని వారి హక్కులను కాపాడుకుందాం అని, బాలికలను స్వేచ్ఛగా ఎదగనిద్దామని అన్నారు. విద్యార్థినులు చదువుపై దృష్టి సారించాలని, ఎన్ని ఆటంకాలు వచ్చిన ఎంచుకున్న లక్ష్యం వైపుగా నడవాలని తెలిపారు. బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలు తెలుసుకోవాలని తెలిపారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి, భేటి బచావో - భేటి పడావో సంబంధిత గోడప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన (ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. భేటి బచావో - భేటి పడావో కార్యక్రమంపై అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. జిల్లాలో భేటీ బచావో - భేటీ పడావో కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని, పాఠశాలలు, కళాశాలలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.సి. డి. ఓ., బాలల పరిరక్షణ సమితి అధికారి ఆనంద్, సి. డి.పి.ఓ.లు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థినులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉపాధ్యాయుని ఉదారత.



**బోథ్, జనవరి 24 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండలంలోని దన్నూర్ బి గ్రామంలోని ఉన్నత పాఠశాలకు ఇటీవల పదవీ విరమణ పొందిన సురేష్ వైద్య అనే ఉపాధ్యాయుడు శుక్రవారం మైక్ సెట్ ను అందించి తన ఉదారతను చాటుకున్నారు. ఒకసారి వివరాలలోకి వెళితే దన్నూర్ బి ప్రాథమిక పాఠశాల లో గత 13 సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా పనిచేసి ఇటీవల పదవి విరమణ పొందారు. ముఖ్యంగా తను పనిచేసిన పాఠశాల పై అభిమానంతో సౌండ్ సిస్టమ్ విరాళంగా అందించినట్లు తెలిపారు. అలాగే ప్రాథమిక పాఠశాల స్థాయి నుండి ఉన్నత పాఠశాలకు వెళ్లిన విద్యార్థులు తన విద్యార్థులేనని బావించి, విద్యార్థుల ఆటలపోటీలకు, ప్రార్థన సమయం లో ఉపయోగపడుతుందని భావించి ఆయన గొప్ప మనస్సుతో సౌండ్ సిస్టంను దన్నూర్ బి ఉన్నత పాఠశాలకు విరాళంగా ఇచ్చినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా తన విధి నిర్వహణలో తల్లిదండ్రుల గ్రామస్తులు సహాయ సహకారాలు అందిస్తూ తనపై చూపిన అభిమానం వెలకట్టలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు చోప్డె , రావుల శంకర్, వి.డి.సి.సభ్యులు, రాజేశ్వర్ రెడ్డి, డాక్టర్ గంగారాం ఉపాధ్యాయులు బైరి సతీష్ కుమార్ , సుకుమార్,నటేష్, గంగాధర్,విజయ్ కుమార్ లతో పాటు ప్రాథమిక, ఉన్నత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్లను వెంటనే కన్వర్షన్ చేయాలని




## - బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి

**మంచిర్యాల నియోజకవర్గం, జనవరి 24 (ప్రజాజ్యోతి):** విద్యు త్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్లను సంస్థలో కన్వెన్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ విద్యుత్ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెకు బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి దీక్ష శిబిరాన్ని సందర్శించి సమ్మె చేస్తున్న ఉద్యోగులకు సంఘీభావం తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్లు తమను సంస్థలోకి కన్వెన్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ గత అయిదు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని అన్నారు. గతంలో కూడా ఆర్టిజన్లు సమ్మె చేసిన సమయంలో అప్పటి ప్రభుత్వం కన్వెన్షన్ చేస్తామని హామీ ఇచ్చి ఉద్యోగులను మోసం చేసిందని అన్నారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఆర్టిజన్ల డిమాండ్ల నెరవేర్చే వరకు వారికి అండగా ఉంటామని వారి తరపున పోరాటం చేనెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అమిరిశెట్టి రాజు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, పట్టి వెంకట కృష్ణ, ఎనగందుల కృష్ణ మూర్తి, బెల్లంకొండ మురళి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన



**రామకృష్ణాపూర్, జనవరి 24(ప్రజాజ్యోతి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డులో 3.64 లక్షల రూపాయల జనరల్ ఫాండ్ నిధులతో నూతన డ్రైనేజీ నిర్మాణ పనులకు వార్డు కౌన్సిలర్ గడ్డం విజయలక్ష్మి - రాజు శుక్రవారం కొబ్బరికాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ విజయలక్ష్మి మాట్లాడుతూ వార్డు ప్రజల సౌకర్యార్థం అనేక అభివృద్ధి పనులను పది సంవత్సరాల కాలంలో పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రజల కోసం ఐదు సంవత్సరాలు వార్డు మెంబర్,ఐదు సంవత్సరాలు కౌన్సిలర్గా నిరంతరం అభివృద్ధి కోసం కట్టుబడి పని చేసినట్లు చెప్పారు. పది సంవత్సరాలు సహకరించిన వార్డు ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. అనంతరం వార్డు ప్రజలు శాలువాతో ఘనంగా సన్మానించారు. రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, లలితా, కవిత, చెరాలు పాల్గొన్నారు.

# గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఇంచార్జీగా నరేష్ గౌడ్



**జన్నారం జనవరి 24 (ప్రజా జ్యోతి న్యూస్ ) :** జన్నారం :గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జి గా మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన పోడేటి నరేష్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు అ సంస్థ వ్యవస్తపకుడు జోగిన పెల్లి సంతోష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. తనను ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జి గా నియమిచడంపట్ల వ్యవస్థాపకులు జోగిన పెల్లి సంతోష్ కుమార్, ఖానాపూర్ బీ ఆర్ ఎస్ నాయకులు పూర్ణ చందర్ నాయక్ ల కు కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్షేమ పథకాలలో పేదలకే ప్రాధాన్యత



## దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**అడ్డాకుల, జనవరి 24 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో పేదలకే మొదటి ప్రాధాన్యత ఉంటుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. మూసాపేట మండలం జానంపేట్ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులను గుర్తించేందుకే గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తామని వివరించారు. ఒక్క జానంపేట గ్రామంలోనే రైతులకు 2 కోట్ల 38 లక్షల రూపాయల రుణమాఫీ చేసామని, 640 కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 449 కుటుంబాలకు 500 లకే సబ్సిడీ సిలిండర్ ఇచ్చామని తెలిపారు. దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో రైతులకు ఏక కాలంలో 21 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశామని, ఈనెల 26వ తేదీన రిపబ్లిక్ డే నాడు ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా వేస్తామని, అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజు, వివిధ శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ యువ నాయకుడు మృతి



**జడ్చర్ల జనవరి 24 (ప్రజా జ్యోతి) :** నియోజకవర్గంలోని నవాబుపేట మండల పరిధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పిట్టల నిరంజన్ ( 32 )శుక్రవారం మృతి చెందాడు. ఈనెల 22వ తేది రాత్రి ప్రమాదవశాత్తు బైకు పైనుండి క్రింద పడి తీవ్రంగా గాయపడిన నిరంజన్ ను హైదరాబాద్ పట్టణంలోని హెల్నెస్ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. గురువారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మారెడ్డి ఆస్పత్రిని సందర్శించి నిరంజన్ కు మెరుగైన వైద్య చికిత్సలు అందించి త్వరగా కోలుకునేలా చూడాలని డాక్టర్లకు సూచించారు. లక్ష్మారెడ్డి చూసి వెళ్లిన కొన్ని గంటలలోపే నిరంజన్ చనిపోయారు. సోషల్ మీడియాలో అత్యంత చురుకుగా ఉండే నిరంజన్ మృతితో ఆ పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మృతితో బి ఆర్ ఎస్ పార్టీలోవిషాద ఛాయలు అలుముకున్నాయి. నిరంజన్ మృతికి సంబంధించి మృతుడి తల్లి సత్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై విక్రం తెలిపారు.

# గణతంత్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి



## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, జనవరి 24 (ప్రజా జ్యోతి):** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. జనవరి 26న ప్రభుత్వ పాలిటెక్నిక్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్న గణతంత్ర వేడుకలను శుక్రవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, డి.ఎస్పీ వేంకటేశ్వర రావు తో కలిసి స్థల పరిశీలన చేశారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చే అతిథులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలకు కూర్చోడానికి సరైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. తాత్కాలిక వైద్య శిబిరం, తాగు నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. వేదిక ఏర్పాటు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, స్వాతంత్ర్య సమర యోధులకు సన్మానం, పోలీస్ కవాతు, శకటాల ప్రదర్శన, జిల్లా అభివృద్ధి కార్యక్రమాల పై స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వంటి కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, డి.ఎస్.పి వెంకటేశ్వరరావు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఏవో భాను ప్రకాష్, స్థానిక తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రతి ఒక్కరు బాలికల చదువును ప్రోత్సహించాలి

## - చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ విజయ్

**వనపర్తి, జనవరి 24 (ప్రజా జ్యోతి):** అమ్మాయిల చదువు దేశానికే వెలుగులాంటిదని, ప్రతి ఒక్కరు బాలికల చదువును ప్రోత్సహించాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ విజయ్ అన్నారు. శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా మహిళ శిశు సంక్షేమ శాఖ లోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం వనపర్తి వారు బేటి బచావో బేటి పడావో పథకము దశాబ్ది పూర్తయిన సందర్భంగా జాతీయ బాలిక దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా జాతీయ బాలిక దినోత్సవం వేడుకను బలకిస్టాపూర్ కస్తూర్బా గాంధీ పాఠశాలలో నిర్వహించారుసి డబ్ల్యూ సి మెంబర్ విజయ్ మాట్లాడుతూ.. సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాల పైన అవగాహన చేస్తూ అమ్మాయి విద్యలో అభివృద్ధి చెందినట్లయితే సామాజికంగా ఆర్థికంగా కూడా అభివృద్ధి చెందుతుందనీ తెలిపారు. దేశ భవిష్యత్తులో వారి యొక్క పాత్ర చాలా అమూల్యమైనదని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ రాంబాబు, జిల్లా మహిళా సాధికారిక కేంద్రం నుండి జెండర్ స్పెషలిస్టులు, శ్రీవాణి, సలోమి, సఖి కేస్ వర్కర్ శ్రావణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాలు

## చైర్మన్ కు అభినందించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ





**నాగర్ కర్నూల్ జనవరి 24( ప్రజా జ్యోతి ప్రతినిధి) :** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామ సమీపంలో శ్రీశైలం ఉత్తర ద్వారకంగా బాసిల్లుతున్న శ్రీ ఉమామహేశ్వర క్షేత్రం ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభమైన విషయం విధితమే. కాగా బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉమామహేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించిన చైర్మన్ బీరం మాధవరెడ్డి పాలకమండలి సభ్యులు పవన్ ఇతర సభ్యులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శుక్రవారం చైర్మన్ బీరం మాధవరెడ్డికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల నేపథ్యంలో వేలాదిగా తరలివచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసిన చైర్మన్కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో ఉమామహేశ్వర క్షేత్రాన్ని అన్ని విధాలుగా ప్రభుత్వపరంగా అభివృద్ధి చెందే విధంగా తమ ప్రయత్నాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే వంశీకృష్ణ పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా చైర్మన్ జి రాజేందర్, అనూష ప్రాజెక్ట్ లిమిటెడ్ ఎండి జలంధర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, నాయకులు తదితరులు ఉన్నారు

# ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు

## మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న గ్రామసభలు





**నాగర్ కర్నూల్ జనవరి 24( ప్రజా జ్యోతి ప్రతినిధి) :** సబ్బండ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం ఏకైక లక్ష్యమని అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు 17వ వార్డు 18వ వార్డు 20వ వార్డులో మున్సిపల్ కమిషనర్ శ్యామ్ సుందర్ తో పాటు కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ చైర్మన్ గ్రామ సభలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి సంక్షేమ పథకాలు అందే విధంగా గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు వ్యాఖ్యానించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు విడుతలవారీగా అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు రేషన్ కార్డులు అందజేస్తామని చైర్మన్ వివరించారు. అదేవిధంగా నాగర్కర్నూల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ మాట్లాడుతూ న నిపక్షపాతంగా ఆరుగురు అందరికీ ప్రత్యేక సంక్షేమ పథకాలు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, ఖడ్గం రఘురాం, కౌన్సిలర్లు వివిధ వార్డుల సభ్యులు తదితరు పాల్గొన్నారు

# అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





## ఉపాధ్యాయులు ఈ వయసులోనే విద్యార్థులను చదువులో మెరుగుపరిచేదిశగా చర్యలు చేపట్టాలి: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 24 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డు ఇవ్వాలన్న ఉద్దేశంతో గ్రామ గ్రామాన గ్రామ సభ, మున్సిపాలిటీలలో ప్రజా పాలన వార్డు సభ పేరిట నిర్వహిస్తున్న కార్యక్రమం ద్వారా నిరుపేదల వివరాలను సేకరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డును అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీలోని 4,12,16 వార్డులలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన వార్డు సభ కౌంటర్ ను మఖ్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సందర్శించారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు కోసమై దరఖాస్తు చేసుకునేందుకు వస్తున్న ప్రజలకు అధికారులు అన్ని విధాల కావలసిన వివరాలను అందిస్తూ వారి దరఖాస్తులు స్వీకరించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులకు సంబంధించిన పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధిదారుడికి అందజేయాలన్న సంకల్పంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ గ్రామాన వార్డు వార్డున ప్రజా పాలన పేరుతో సభలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను గుర్తించడం జరుగుతుందన్నారు. విడుదల చేసినటువంటి లిస్టులో ఎవరివైనా పేరు లేకపోయినాచో వార్డు సభలలో కూడా దరఖాస్తు చేసుకో వచ్చన్నారు. ఇందిరమ్మ ఇండ్లను పూర్తిగా అర్హులైన వారికి ఇవ్వ డం జరుగుతుందన్నారు. వార్డు సభలకు వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి అర్హులందరికీ పథకాలు వర్తింపజేయడం జరుగుతుందని అభివృద్ధి సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగుతాయని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే వాక్యటి శ్రీహరి స్పష్టం చేశారు. అనంతరం అక్కడ ఉన్నటువంటి మండల ప్రాథమిక పాఠశాలను,అంగన్వాడి కేంద్రాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సందర్శించారు. పాఠశాలలలో ఉపాధ్యాయులు చదువును సరిగ్గా చెబుతున్నారా లేదా అని,సరైన మధ్యాన భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థినీ, విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు. అంగన్వాడీ కేంద్రంలో అక్కడే ఉన్న పాఠ్య పుస్తకాన్ని తీసుకొని చిన్నారి విద్యార్థులకు పాటలు చెప్పారు. దీంతో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠాలు చెప్తుంటే తన చిన్ననాటి చదువుకొనే రోజులను గుర్తుకొస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు వి.వెంకటేష్ (టీవీ9),కట్ట వెంకటేష్,బోయ వెంకటేష్,వార్డు కౌన్సిలర్ చీరాల సత్యనారాయణ,కే మణెమ్మ, బి.రవికుమార్, గణేష్ కుమార్, 16 వార్డు కౌన్సిలర్ కొండయ్య, మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకవంతమైన ప్రజాపాలనను అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## - అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా ప్రత్యేక దృష్టి

## - ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి, జనవరి 24 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో పారదర్శకవంతమైన ప్రజాపాలనను అందించడమే లక్ష్యంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన గ్రామసభలను గ్రామ గ్రామాన నిర్వహిస్తుందని... ఈ గ్రామసభల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు.వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం ఏదుట్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు గత పదేళ్లుగా బీ ఆర్ ఎస్ పార్టీ ప్రజలకు ఎలాంటి న్యాయం చేయలేదని ఆయన అన్నారు.గ్రామాలలోని నిరుపేదలకు పదేళ్లుగా ఒక్క రేషన్ కార్డు, కానీ ఇండ్లు కానీ ఇవ్వలేదని నేడు నిర్వహించే గ్రామ సభల్లో రేషన్ కార్డుల కోసం ఇందిరమ్మ ఇండ్ల కోసం వేలాదిగా దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. దరఖాస్తు చేసుకునే ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని ఎవ్వరు కూడా నిరాశ నిస్పృహలకు లోను కావద్దని బరోసా కల్పించారు.అధికారులు సైతం దరఖాస్తు చేసుకునే నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే కార్యక్రమంలో భాగంగా గ్రామాలకు వచ్చే అధికారులకు గ్రామస్తులు సహకరించి ప్రభుత్వ లబ్ధి పొందాలని ఆయన సూచించారు.ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని ప్రజలెవరు ఆత్రుత చెందాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గోపాల్పేట, రేవల్లి, ఏదుల, మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలి




## - అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్

**వనపర్తి, జనవరి 24 (ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండడమే కాకుండా, వాటిని తప్పక పాటించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో రోడ్డు భద్రతపై ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు జిల్లాస్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ పోటీలలో వీపనగండ్ల విద్యార్థుల బృందం ప్రథమ స్థానంలో నిలవగా, మదనాపురం, కొత్తకోట మండలాల బృందాలు తర్వాతి స్థానాలలో నిలిచాయి. ఈ సందర్భంగా ఆయనకు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి ఒకరు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండడమే కాకుండా, తప్పనిసరిగా నియమాలను పాటించాలని కూడా తెలిపారు. బైక్ పై ప్రయాణించేటప్పుడు హెల్మెట్, షూస్ ధరించాలని సూచించారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీలలో హాజరై అత్యుత్తమంగా ప్రతిభ కనబరిచిన వారిని అదనపు కలెక్టర్ అభినందించారు. గెలుపొందిన టీమ్ లకు త్వరలోనే బహుమతి ప్రధాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి చదువు పునాది



## -ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూలు, జనవరి 24ప్రజా జ్యోతి :** మహిళల అభివృద్ధికి చదువు పునాది లాంటిదని నాగర్కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్.కూచకుళ్ల రాజేశ్రెడ్డి అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ బాలిక దినోత్సవ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సాధికారత సాధ్యం కావాలంటే బాలికలకు విద్యా ఎంతో అవసరమని,విద్యలో రాణించడంతోపాటు బాలికలు ఆత్మరక్షణకు కరాటే అలవాటు చేసుకోవాలని అన్నారు.నేడు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని ప్రతి కుటుంబంలో విద్యను ప్రోత్సహించాలని,మహిళా సాధికారత కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలనిఅది విద్య వల్లే సాధ్యమవుతుందని, ప్రభుత్వం బాలికల విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక రెసిడెన్షియల్,ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ప్రారంభించానుంద"ని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బాలికల ఎదుగుదలకు ప్రోత్సహించాలి

- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ

- వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలి

జాతీయ బాలిక దినోత్సవం, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం-2025 లో నగర మేయర్, జిల్లా కలెక్టర్ లతో కలసి పాల్గొన్న మంత్రి







**వరంగల్ సిటీ, జనవరి 24 (ప్రజాజ్యోతి):** ఆడపిల్లలను ప్రోత్సహించాలని, బాలికలను సమాజంలో ఎదగనివ్వాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ పేర్కొన్నారు. జాతీయ బాలిక దినోత్సవం- 2025, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం-2025 (ఈ నెల 1 నుండి 31 వరకు) ను పురస్కరించుకొని శుక్రవారం బల్దియా పరిధి 41వ డివిజన్ శంభునిపేట లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్య రాణి, కార్పొరేటర్ పోశాల పద్మ లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి మాత్యులు శ్రీమతి కొండ సురేఖ ప్రారంభించారు. కార్యక్రమంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, డి డబ్ల్యూ ఓ రాజమణి, డి ఈ ఓ జ్ఞానేశ్వర్, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఎం వి ఐ జయపాల్ రెడ్డి బల్దియా అదనపు కమిషనర్ జోనా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ ఆడపిల్లలను రక్షించాలని ప్రతిజ్ఞ చేయించి, భేటీ బచావో బేటి పడావో పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆడపిల్లల లింగ నిష్పత్తిని కాపాడటం వారికి విద్యను చేరువ చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం భేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని తీసుకొచ్చి పదేళ్లు పూర్తి చేసుకుందన్నారు. బాలికలు లింగ వివక్షను అధిగమించి తమ కలలను సాధించుకునేందుకు ఈ కార్యక్రమం మెరుగైన వాతావరణాన్ని కల్పించిందని అన్నారు. బాలికలలో ఏకాగ్రత, సమన్వయం, పోటీతత్వం ఉంటేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. అర్ధరాత్రి ఆడపిల్ల స్వేచ్ఛగా తిరిగితేనే స్వాతంత్ర్యం వచ్చినట్టు గాంధీ తెలిపారని, నేడు అమ్మాయిలకు భద్రత అంతట కరువైందని, వయస్సుతో సంబంధం లేకుండా అమ్మాయిలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని, ఆడ పిల్లలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మొబైల్ ఫోన్ల వల్ల మంచి కంటే చెడు ఎక్కువ ఉందని అమ్మాయిలను సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. బాలికలు ఇష్టపడి చదివి తల్లితండ్రుల ఆశయాలను సాకారం చేస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించి భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ప్రమాదాల బారిన పడకుండా, ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకునేందుకు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు విధిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని మంత్రి సురేఖ అన్నారు. నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతోమంది నిండు ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలిగిస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్నచిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు. రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతోమంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నిబంధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ, ఎవరికివారు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు. అంతకుముందు బచావో బేటి పడావో అవగాహన ర్యాలీలో మంత్రి, కలెక్టర్ పాల్గొన్నారు. నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు మంత్రి, మేయర్, కలెక్టర్ లు జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను అందజేశారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ప్రభుత్వం బాలికల ఆరోగ్యం సంరక్షణ పై ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వ పాఠశాలల్లో అందించడంతోపాటు డైట్ చార్జీలను కూడా పెంచిందన్నారు. ఈ సంవత్సరం బాలిక భవిష్యత్తుతో పాటు సంరక్షణకు కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. చిన్నతనం నుండే తల్లిదండ్రులు పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. సమాజంలో మార్పు వచ్చినప్పుడే మహిళలకు రక్షణ ఉంటుందని ఈ సందర్భంగా మేయర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ జిల్లాలో రవాణా శాఖ ఆధ్వర్యంలోనెల రోజుల పాటు విస్తృత స్థాయిలో కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సమాజంలో తల్లిదండ్రులు అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలను కూడా ప్రాధాన్యత ఇస్తున్నారు అన్నారు. పురుషులు చేయని కొన్ని కార్యాలను మహిళలు సాధించారని, వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చలో సంగారెడ్డి సి పి ఎం మహాసభలను జయప్రదం చేయాలి



సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్

**పాలకుర్తి జనవరి 24( ప్రజా జ్యోతి )** సంగారెడ్డి పట్టణంలో నిర్వహించే సిపిఐ ఎం రాష్ట్ర మహాసభలు 25 నుండి 28 వరకు జరిగే మహాసభలను జయప్రదం చేయాలని శుక్రవారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ స్మారక భవనంలో కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన పోరాడుతున్న పార్టీ సిపిఎం అని, విద్యార్థి. యువజన,మహిళ, వృత్తిదారుల,వ్యవసాయ కూలీలు, రైతుల, అసంఘటిత రంగ కార్మికుల, మధ్యతరగతి ఉద్యోగుల,మైనార్టీల అన్ని రంగాల ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజా ఉద్యమాలకు సారాద్యం వహించి సిపిఎం ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నామని తెలిపారు. 25 నుండి 28 తేదీలలో సంగారెడ్డి పట్టణంలో సిపిఎం నాలుగో రాష్ట్ర మహాసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పలు తీర్మానాలు చేసి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ పోటీపీలో సభ్యురాలు మాజీ ఎంపీ బృందా కారత్, పార్టీ పొలిటి బ్యూరోసభ్యుడు బివి రాఘవులు,రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పాల్గొంటారని తెలిపారు.ఈ బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మాదార్, బెల్లి సంపత్, మూస్కు ఇంద్రారెడ్డి, బి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మారెమ్మ గుడి పండుగకు 50 వేల విరాళం అందించిన ఎస్సార్.అర్. చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.



**రాయపర్తి, జనవరి 24, ప్రజా జ్యోతి.:** రాయపర్తి మండలం మైలారం గ్రామంలోనీఎస్సి కుల సంఘము పెద్ద మనుషులు వినతి మేరకు త్వరలో నిర్వహించనున్న దుర్గమ్మ పండుగ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం గుడి పండుగకు 50,000 రూపాయలు ఎస్.అర్.అర్.ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులైన అందరూ వినియోగించుకోవాలి



- ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ భాస్కర్ నాయక్

**పర్వతగిరి, జనవరి 24 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండలం గోరుగుట్ట తండా గ్రామ పంచాయతీ పరిదీలో నివసిస్తున్న అర్హులైన అందరూ లబ్ధిదారులకు ఈ పథకాల కింద సహాయం అందించాలని ప్రభుత్వం యొక్క ఉద్దేశంతో గ్రామపంచాయతీ కార్యదర్శి దయాకర్ ఆధ్వర్యంలో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డ్, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు అర్హులైన పేదవాళ్లు వినియోగించుకొని దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అనంతరం లబ్ధిదారుల వివరాలను కార్యదర్శి దయాకర్ చదివి వినిపించారు, పథకాలలో పేర్లు రాని వారు దరఖాస్తులను కార్యదర్శి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య భగ్య నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోత్ భాస్కర్ నాయక్, యూత్ నాయకులు మోహన్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు బానోత్ రవికుమార్, రమేష్, వీరమ్మ, మైబు, కల్పన, బూత్ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువులతో క్రీడలు శారీరక మానసికతను చైతన్య పరుస్తాయి



**పాలకుర్తి జనవరి 24( ప్రజా జ్యోతి )** విద్యార్థులకు చదువులతో క్రీడలు శారీరక మానసిక అభివృద్ధి, ఉల్లాషాన్ని చైతన్య పరుస్తాయని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు ఎడవెల్లి సోమల్లయ్య అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఆటల పోటీలకు క్రీడా నిర్వహణకు పదివేల రూపాయలు బహుమతి ప్రధానం చేశారు. క్రీడలను ప్రధానోపా ధ్యాయురాలు పాయం శోభారాణి ప్రారంభించి విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఓరుగంటి రమేష్ , సోమల్లు ,బలరాం, నరసింహమూర్తి, వెంకటయ్య, మెహరుణ్ణిసా బేగం, మాలతి, అన్నపూర్ణ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీగా గంజాయి స్వాధీనం ..

ముగ్గురు వ్యక్తుల నుండి 63 వేల గంజాయి స్వాధీనం అరెస్ట్




**మంగపేట, జనవరి 24(ప్రజా జ్యోతి ):** గంజాయి తరలిస్తు తున్న ముగ్గురిని పట్టుకొని వారి నుంచిరూ. 63 వేల విలువైన గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఏటూరునాగారం సీఐ. ఎ.శ్రీనివాస్, ఎస్ఐ టీవీఆర్.సూరి తెలిపారు. శుక్రవారం స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగపేట పోలీసులు గురువారం రాత్రి కమలాపూర్ ఆంజనేయ స్వామి టెంపుల్ దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు కదలికలు అనుమానాస్పదంగా ఉండడంతో వారిని విచారించగా వారు మొరం కుమార్ తండ్రి మాసయ్య( 25) వాజేడు మండలం, వావిలాల సంతోష్, తండ్రి పోషాలు, వయసు (24) వెంకటాపురం నరం దాసరి ప్రవీణ్ కుమార్ తండ్రి బాలు, వయసు( 19) వెంకటాపురం అని తెలిపారు. వారి దగ్గర ఉన్న బ్యాగ్ చెక్ చేయగా దాంట్లో 2.5 కేజీ కిలోల గంజాయిని గుర్తించి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.శుక్రవారం వారిని జ్యుడీషియల్ కస్టడీ కు పంపినట్లు తెలిపారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.63 వేలు ఉంటుందని తెలిపారు. గంజాయి పట్టుకున్న పోలీస్ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస అవుతున్నారని తల్లిదండ్రులు వారిని గుర్తించి సరైన మార్గంలో పయనించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి అమ్మిన సేవించిన కఠిన చర్యలు తప్పవని గంజాయి అమ్మకాలు, రవాణా చేసే వారి వివరాలు తెలిపిన వారికి భారీ పారితోషికం ఇవ్వడం జరుగుతుందన్నారు. వివరాలను కూడా గోప్యంగా ఉంచడం జరుగుతుందని సీఐ తెలిపారు. సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ చుక్కయ్య, కానిస్టేబుల్స్ మోహన్ ,ప్రసాద్, చంద్రమోహన్ లు పాల్గొన్నారు.

## లక్ష్మణ్ బాబు పై అసత్య ఆరోపణలు చేస్తే ప్రజలు తరిమి కొడతారు

బిఆర్టియు ములుగు జిల్లా అధ్యక్షుడు షేక్ కుర్బాన్ అలీ



**మంగపేట, జనవరి 22(ప్రజా జ్యోతి ):** బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు పై అసత్య ఆరోపణలు చేస్తే ములుగు జిల్లా ప్రజలు తరిమి కొడతారు అని బిఆర్టియు ములుగు జిల్లా అధ్యక్షుడు షేక్ కుర్బాన్ అలీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం గడిచిపోయిన తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 420 హామీలతోపాటు 6 గ్యారెంటీలలో ఏ హామీ కూడా సరిగ్గా అమలు చేయలేని మీరు బిఆర్ఎస్ పార్టీని విమర్శించేది అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించింది తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. ఆసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,వికలాంగులకు పెన్షన్లు, రైతుబంధు, రైతు భరోసా, కెసిఆర్ కిట్లు, విద్యార్థులకు స్కాలర్షిప్లు, గురుకులాలు, దవఖానాలు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన బిఆర్ఎస్ పార్టీని మీరా విమర్శించేది?కన్నాయిగూడెం మండలంలో నిన్న జరిగిన ప్రజా పాలన గ్రామసభలో నాకు ఇల్లు రాలేదని కుమ్మరి నాగేశ్వరరావు పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించాడు. మీరు ఇల్లు ఇచ్చినట్లయితే అతడు పురుగుల మందు ఎందుకు తాగుతాడు దానికి లక్ష్మణ్ బాబు ప్రేరేపించే విధంగా మాట్లాడినాడు అనడం సిగ్గుచేటు మీపార్టీ చేతగానితనం లక్ష్మణ్ బాబు మీద బురద చల్లే విధంగా విమర్శలు చేస్తే ములుగు జిల్లా ప్రజలు చూస్తూ ఊరుకోరు మీకు బుద్ధి చెబుతారు. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఒక్క ఇల్లు కానీ ఒక రేషన్ కార్డు కానీ రైతు భరోసా కానీ ఎక్కడ ఇవ్వలేదు పరిపాలన చేతకాని మీరా మా జిల్లా అధ్యక్షుడిని విమర్శించేది? ములుగు జిల్లాలో ఎవరికి ఆపద వచ్చిన నేను ఉన్నానని అడిగిన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సహాయం చేసే లక్ష్మణ్ బాబు ని విమర్శిస్తే స్వచ్ఛందంగా ప్రజలే తిరగబడే పరిస్థితి వస్తుంది అనిఅన్నారు.గుడ్ల దేవేందర్ లక్ష్మణ్ బాబుని విమర్శించే స్థాయి నీకు లేదు ప్రజా క్షేత్రంలో నీతో మాట్లాడటానికి కన్నాయిగూడెం మండలంలోని మా గ్రామ స్థాయి కార్యకర్తలు చాలు కాంగ్రెస్ పార్టీ పెద్దల మన్ననలు మెప్పులు పొందటానికి మా జిల్లా అధ్యక్షుడిని విమర్శించే స్థాయి నీది కాదు లక్ష్మణ్ బాబు ప్రజలకు చేస్తున్న సహాయంలో నీవు ఎంతమందికి సహాయం చేసావో చెప్పగలవా? అని బిఆర్టీయు ములుగు జిల్లా అధ్యక్షుడు షేక్ కుర్బాన్ అలీ మండిపడ్డారు.

## రసాభాసగా గ్రామసభ



వంద రోజులు పని చేసిన ఆత్మీయ భరోసా నోచుకోలేమా ప్రజల ఆందోళన,

ఇండ్లు ఉన్నవాళ్లే అర్హుల అంటూ శాపనార్థాలతో అట్టుడికిన గ్రామసభ,

**శాయంపేట జనవరి 24 ప్రజా జ్యోతి :** పత్తిపాక శాయంపేట గ్రామాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ప్రజా పరిపాలన రాసాభాసగా ముగిసింది. గ్రామ పంచాయితీ కార్యదర్శిల అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఈ సభకు స్పెషల్ ఆఫీసర్ రంజిత్ కుమార్, ఆర్ ఐ రమేష్ హాజరయ్యారు. ఈ సభకు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా, పథకాలకు సంబంధించిన అర్హుల లిస్టు అధికారులు చదువుతుండగా ప్రజలు అడ్డుకున్నారు. 100 రోజుల ఉపాధి హామీ పనులు చేసిన వారికి ఆత్మీయ భరోసా లిస్టులో పేరు రాలేదంటూ అధికారులను నిలదీశారు. ఇండ్లు ఉన్నవాళ్లకే లిస్టులో పేరు రావడం ఏందంటూ అధికారులపై మండిపడ్డారు. ప్రభుత్వం అర్హులకు మాత్రమే పథకాలు అందజేయాలంటూ చెపుతుంటే అధికారులు మాత్రం ఇండ్లు ఉన్న వాళ్లకే అర్హులాగా లిస్టులో ప్రకటిస్తున్నారంటూ ఆందోళనకు దిగారు. ఎవరికోసం ఈ ప్రజా పాలన గ్రామసభలు నిర్వహిస్తున్నారు అంటూ నిలదీశారు. లిస్టులో రానివారు ఇప్పుడు దరఖాస్తు పెట్టుకుంటే మళ్లీ లిస్ట్ అవుట్ ఎప్పుడు చేస్తారంటూ మండిపడ్డారు. ప్రజలను పరేషాన్ చేయడమే ఈ గ్రామ సభలు తప్ప నిజమైన అర్హులకు పథకాలు అందడం లేదంటూ ప్రజలు మండిపడ్డారు. ఎంపిక పాదదర్శంగా జరగకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 2023 - 24వ సంవత్సరం నిబంధనలను తొలగించాలి

ఎంపీడీవో కి బి ఎస్ ఎస్ సంఘం నాయకుల వినతి,



**శాయంపేట జనవరి 24 ప్రజా జ్యోతి :** ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 2023 - 2024 వ సంవత్సరం నిబంధనలను తొలగించాలి, ఉపాధి హామీ పని చేసిన ప్రతి ఒక్కరికి అర్హత కల్పించాలి అంటూ బి ఎస్ ఎస్ వ్యవస్థాపకులు మారపల్లి క్రాంతి కుమార్, జిల్లా నాయకులు మారేపల్లి విజయ్ కుమార్, శుక్రవారం స్థానిక ఎంపీడీవో ఫణి చంద్ర కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023-2024 సంవత్సరంలో పనిచేసిన కూలీలకు మాత్రమే సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తామని ప్రకటించడం జరిగింది.ఈ నిబంధన పెట్టడం వల్ల సంవత్సరాల తరబడి ఉపాధి హామీ పనిచేసి 2023 -2024 వ సంవత్సరంలో ఆరోగ్య రీత్యా కొన్ని వ్యక్తిగత కారణాలవల్ల ఈ సంవత్సరంలో పనిచేయని వారు అనేకమంది ఉన్నారు, ఇప్పుడు ఈ నిబంధన పెట్టడం వల్ల కొద్ది మందికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది, ఇంతకాలం పని చేసిన వారికి ఈ పథకం వర్తించకపోవడం అనేకమంది కూలీలకు బాధ కలిగించే విషయం, కాబట్టి తక్షణమే ప్రభుత్వం ఈ నిబంధన పై పునరాలోచించి ఈ ఆర్థిక సంవత్సరం గడువును ఎత్తివేసి ఉపాధి పని చేసిన ప్రతి ఒక్క కూలికి సంవత్సరానికి 12,000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగిందన్నారు.

# అట్టహాసంగా ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభోత్సవం

**ప్రెస్ క్లబ్ కార్యాలయం ఏర్పాటు చేయడం శుభ సూచకం**

**కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి**

**గరిడేపల్లి,జనవరి 24(ప్రజా జ్యోతి):** గరిడేపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి ప్రారంభించారు.కార్యాలయ ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, ఎమ్మార్వో బండ కవిత, ఎంపీడీవో సరోజ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిది అని జర్నలిస్టు బాధ్యతతో పనిచేస్తేనే నిజాలు బయటకు వస్తాయని ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా జర్నలిస్టు పనిచేస్తారని ప్రతినిత్యం ప్రజా సమస్యలపై సృజనాత్మక స్టోరీలను అందిస్తూ మరుగున పడ్డ నిజాలను బయటకు తీయడం అది ఒక జర్నలిస్టుకే సాధ్యమని అలాంటి జర్నలిస్టులు తమ కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం సంతోషకరమైన విషయం అని అన్నారు.ప్రతి జర్నలిస్టు తన ఉద్యోగాన్ని తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించితే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.జర్నలిస్టులు సమస్యలపై ఎప్పుడు పోరాటం చేస్తూనే ఉండాలన్నారు.ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు వార్తలు రాసే



జర్నలిస్టులు వారికి ఒక కార్యాలయం ఉండడం అవసరమని దాని ద్వారా ప్రజలు కూడా తమ సమస్యలను తెలపడానికి వస్తారని అలాంటి కార్యాలయాన్ని ఈరోజు వర్కింగ్ జర్నలిస్ట్ లు ఇక్కడ కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కడారు వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి సండ్ర శివ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బండ కవిత,ఎంపీడీవో ఆర్ సరోజ,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసన్న కుమారి, ఇన్చార్జి ప్రిన్సిపాల్ నాగరాజు, కెవికే ఇంచార్జి నరేష్,ఏఈ గన్న సాయి కృష్ణ,ఏపీవో సురేష్, మాజీ ఎంపీపీ కటకం రమేష్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు



గుగులోతు కృష్ణ నాయక్,బిఆర్ఎస్ నియోజక వర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్,సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకుబ్,సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కుక్కడపు వెంకటేశ్వర్లు,టీడీపీ పార్టీ మండల అధ్యక్షుడు కీసర నాగయ్య,లయిన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి,మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి,ఎంపీటీసీలు పరమేష్,సందీప్, చాందిమియా,గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షులు గెల్లి సతీష్ కుమార్ ,మాజీ సర్పంచులు కీతారామారావు,బాదే నరసయ్య,త్రిపుర సుధాకర్ రెడ్డి, గుండు రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ కాన్వాయ్ సడెన్ బ్రేక్



**కాన్వాయ్ వెనుక వస్తున్న నాయకుల వాహనాలు పాక్షికంగా ధ్వంసం**

**గరిడేపల్లి,జనవరి 24(ప్రజా జ్యోతి):** మంత్రి ఉత్తమ్ కాన్వాయ్ సడెన్ బ్రేక్ తో కాన్వయ్ లోని ముఖ్య నాయకుల కార్లు స్వల్పంగా దెబ్బతిన్న సంఘటన శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో జరిగింది.పాలకీడు మండల పరిధిలోని జాన్ పహాడ్ గ్రామంలో జరిగే ఉర్సు కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో గరిడేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్ ఎదుట ఆగి ఉండడంతో మంత్రి ఉత్తమ్ వారిని కలిసేందుకు ఆగడంతో కాన్వాయ్ లోని వాహనాలు డ్రైవర్ సడెన్ గా ఆపడంతో కాన్వాయ్ వెనుక వస్తున్న కాంగ్రెస్ నాయకుల వాహనాలు 6 కార్లు ఒకదాని ఒకటి ఢీకొన్నాయి.3 వాహనాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి.కాగా ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు మెషిన్లు పంపిణి



**భువనగిరి,జనవరి 24(ప్రజాజ్యోతి) :** రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ వారి,ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ మరియు మైనింగ్ అండ్,ఇంట్రా లిమిటెడ్, సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా ఫకీర్ కొండల్ రెడ్డి,మాజీ అధ్యక్షులు ఆధ్వర్యంలో మహిళల పురోగతికి,10,మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్స్ అందించడం జరిగింది ఈ కార్యక్రమం లో రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎండీ హనీఫ్ మెమన్, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి గుమ్ముల మల్లేశం,కోశాధికారి క్లబ్,డైరెక్టర్స్, బద్ధం శ్రీనివాస్ రెడ్డి ఎస్పీ ఉపేందర్ రావ్,లబ్ధి దారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలో అధికార దర్పం ప్రజలకు అవమానం



**- కనీస ఏర్పాట్లు కరువు**

**- మూడు గంటల పాటు నిలబడి ఉన్న జనం**


**మునగాల, జనవరి 24 (ప్రజా జ్యోతి,):** -ప్రజల బలహీనతలు కొందరి అధికారులకు బలంగా మారి తమ దర్పాన్ని ప్రదర్శిస్తున్నారు. గ్రామ సభలో కనీస ఏర్పాట్లు చేయకపోవడంతో సుమారు మూడు గంటల పాటు జనం నిలిచి ఉన్న సంఘటన మండల కేంద్రమైన మునగాలలో శుక్రవారం చోటు చేసుకుంది. ప్రజా పాలనలో సంక్షేమ పథకాలు తమకు అందుతాయి అన్న ఆశతో గ్రామసభలకు వచ్చిన ప్రజలను కొంత మంది అధికారుల తీరు జనాన్ని అవమానపరిచే విధంగా ఉందన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. సంక్షేమ పథకాలపై గ్రామ సభల్లో ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత ఉన్న అధికారులు తమ తీరు ఇంతే అన్న చందంగా వ్యవహరించడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన వారికి ఇది ఇంతే ఉంటే ఉండండి లేకపోతే పొండి అంటూ హుకుం జారి చేసే స్థాయికి అధికారులు చేరారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మునగాలలో జరిగిన గ్రామసభలో వచ్చిన అధికారులకు కుర్చీలు టేబుళ్లు ఏర్పాటు చేశారు. కానీ వచ్చిన ప్రజలకు కనీసం కూర్చునేందుకు కుర్చీలు కూడా వేయలేదు. దీంతో పలువురు వృద్ధులు వికలాంగులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని గమనించిన సామాజిక కార్యకర్త గంధం సైదులు అధికారులను నిలదీయడంతో అడిగిన దానికి సమాధానం చెప్పకుండా పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు ఒక విద్యార్థిని కూర్చో అంటూ గద్దాయించినట్లుగా సదరు అధికారి ప్రవర్తించడంతో అక్కడ ఉన్న ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభలలో అధికారుల నిర్లక్ష్య వైఖరి తో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందకుండా పోయే పరిస్థితి నెలకొందని పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామసభల ద్వారా ప్రజలకు పూర్తి వివరాలు అందజేయాల్సిన బాధ్యత ఉన్న అధికారులే రాజకీయ పార్టీకి చెందిన నాయకుల్లా ప్రవర్తించడం అక్కడ ఉన్న వారిని విస్మయానికి గురిచేసింది. దీంతో అర్హులైన మా దరఖాస్తులు ఏ మేరకు ఆమోదానికి గురవుతాయోనని ఆందోళన చెందుతున్నారు. సభను బాధ్యతగా ముందుండి నిర్వహించాల్సిన మండల అభివృద్ధి అధికారి కేవలం సాదాసీదాగా లబ్ధిదారుల పేర్లు చదివి సమావేశాన్ని ముగించి చేతులు దులుపుకోవడం ఏమిటని పలువురు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు మండల కేంద్రంలోని అర్హుల జాబితా ను రాజకీయాలకతీతంగా చూడాలని లబ్ధిదారులు ప్రజలు కోరుతున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**ప్రభుత్వ పథకాలకు ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి**

**48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 24(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తుందని 48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందించనున్న వివిధ సంక్షేమ పథకాల అర్హుల జాబితాను ఎంపిక చేసేందుకు గాను శుక్రవారం 48వ వార్డులో ఏర్పాటు చేసిన వార్డు సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.ప్రజా పాలనలో ఎవరు ఏ పథకానికి దరఖాస్తు చేసుకున్నారో వారి పేర్లను మాత్రమే వార్డు సభల్లో అధికారులు ప్రకటిస్తున్నారని తెలిపారు.అధికారులు చదివి వినిపించిన జాబితాలో పేర్లు లేని



వారు ఏ సంక్షేమ పథకాలకు అర్హులవుతారో గుర్తించి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపారు.ప్రజలు ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో రాపర్తి నాగరాజు ,బొమ్మిడి అశోక్,షేక్ మీరా,ఆర్పి మంత్రాల పద్మ,మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారదిగా పనిచేయాలి

**-తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ డైరీ ఆవిష్కరించిన**

**నీటిపారుల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**హుజుర్ నగర్, జనవరి 24 :(ప్రజా జ్యోతి) :** ప్రజాస్వామ్యంలో పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి, వారధిగా పనిచేయాలని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం హుజునగర్ పట్టణంలోని మంత్రి ఉత్తమ క్యాంప్ కార్యాలయంలో టియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ డైరీ ని ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని అన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రికల కి ఎంతో గౌరవం ఉందని దాన్ని కాపాడుకోవాలన్నారు. దేశంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ అతిపెద్ద సంస్థగా పనిచేస్తుందని, ప్రజాస్వామ్య ని కాపాడేందుకు నిరంతరం కృషి చేయడం గర్వకారణం అన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. జర్నలిస్టులకు గతంలో ఇచ్చిన హామీలు కూడా అమలు చేస్తామని వెల్లడించారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పాటుపడుతుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకువెళ్లేందుకు పత్రికలు



సహకరించాలన్నారు. . తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేసే విమర్శలు అర్థం లేదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచలేదన్నారు. గడచిన పదేళ్లలో బిఆర్ఎస్ తెలంగాణలోని అనేక సామాజిక వర్గాలను పెద్ద ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడుతుందని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు బసవోజు శ్రీనివాస చారి, షేక్ జానీ పాషా, నరేందర్, ఆర్ పి గౌడ్, ఇందిరాల రామకృష్ణ, కోమరాజు అంజయ్య, దెనమ కొండ శేషం రాజు, పిల్లల మర్రి శ్రీనివాస్, దేవరం వెంకటరెడ్డి, ఇట్టిమల్ల రామకృష్ణ, షేక్ నాగుల్ మీరా పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి



**42 వ వార్డు కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 24(ప్రజాజ్యోతి):** అర్హులందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని 42 వ వార్డు కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ అన్నారు.శుక్రవారం నాడు వార్డులో జరిగిన వార్డు సభలో ఆమె మాట్లాడుతూ వార్డు ఆఫీసర్ చదివిన జాబితాలో పేర్లు రానివారు తిరిగి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.తాము దరఖాస్తు చేసుకున్నప్పటికీ పేర్లు లేకపోవడం పట్ల ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారు.దరఖాస్తు చేసుకున్న పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని,జాబితాను వార్డు ప్రజలకు అందుబాటులో వుంచాలని కౌన్సిలర్ సూచించారు.వార్డులో నెలకొన్న మంచినీటి సమస్య పై బిఆర్ ఎస్ పార్టీ నాయకులు అంగిరేకుల నాగార్జున కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ ఇఇ దృష్టి కి తీసుకుని వెళ్లారు.నూతనంగా పైపులు వేసి మంచినీటి సమస్య పరిష్కారం చేస్తామని ఇఇ కిరణ్ ఈ సందర్భంగా తెలియజేశారు.దరఖాస్తు ఫారాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడినారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అంగిరేకుల రాజశ్రీ, ఇఇ కిరణ్,బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంగిరేకుల నాగార్జున,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి రుద్రంగి రవి,వార్డు అధికారి రోజా ,బండపల్లి పాండురంగ చారి,గుండా వాణి,పాలడుగు శ్రీదేవి,సట్టు శంకర్, సట్ల మహేష్,సట్ల మధు,కూసు పరమేశ్,సోమా,ప్రవీణ్ పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో పత్రికలు నిష్పక్షపాత ధోరణితో వ్యవహరించాలి

**-ప్రజా జ్యోతి దినపత్రిక డైరీ నీ ఆవిష్కరించిన నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హుజూర్ నగర్ జనవరి 24 (ప్రజా జ్యోతి) :** ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో పత్రికలు నిష్పక్షపాత ధోరణితో వ్యవహరించాలి రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని క్యాంప్ కార్యాలయం నందు ప్రజా జ్యోతి దినపత్రిక డైరీ నీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పత్రిక స్వేచ్ఛ లేదని, నేడు ప్రజా పాలనలో పత్రికలకు స్వేచ్ఛ స్వతంత్రం వచ్చిందని, ప్రజా జ్యోతి దినపత్రిక మంచి మంచి కథనాలతో ప్రజల మన్ననలు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇందిరాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబివి పాఠశాలలో బేటిబచావో,బేటి పడావో కార్యక్రమం

**నిడమనూరు,జనవరి 24(ప్రజాజ్యోతి):** జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని బేటిబచావో,బేటి పడావో కార్యక్రమంలో నిడ మనూరు మండలకేంద్రంలోని కేజీబివి పాఠశాలలో శుక్రవారం అనుముల ప్రాజెక్ట్ పరిధిలోని ఐసిడిఎస్ సూపర్వైజర్ సైదాబేగం ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన నిర్వహించినట్లు అన్నారు.ఈసందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సైదాబేగం మాట్లాడుతూ బేటి బచావో,బేటీపడావో కార్యక్రమంలో భాగంగా బాలికల గురించి ప్రజల్లో పూర్తి చైతన్యం తీసుకువచ్చి వారికి అన్ని రంగాల్లో అవకాశాలను,హక్కులను కల్పించడం జాతీయ బాలికాదినోత్సవం ముఖ్యం ఉద్దేశమన్నారు.అదేవిధంగా మహిళా సాధికారత,పూర్వప్రాథమిక విద్య ఉద్దేశం ,పిల్లల సెక్స్ రేషియో గురించి అమ్మాయిల రక్త హీనత ,అమ్మాయిల చదువు ఆరోగ్యం, పౌష్ఠికాహారం ఫోక్స్ చట్టం గురించి బాల బాలికలకు అవగాహన కల్పించారు.అదేవిధంగా బాలదశ గురించి, శరీరంలో జరిగే మార్పుల గురించి బేటి బచావో,బేటీపడావో క్రింద అమ్మాయిలు ఆత్మధైర్యంతో ఎదగాలి .ఆటంకాలను అదిగమించు ఉన్నతంగా ఆదర్శవంతంగా సమాజంలో మంచి నడవడికతో మెలిగాలని కిషోర బాలికలకు అవగాహన తెలియజేశారు.రాజేశ్వరి, వహీదా, పద్మజ,పద్మావతి, కేజీబివి స్కూల్ ఎస్ జ్యోతి ,ఎస్ కే హసీనా, సుల్తానా,సంధ్యారాణి, బి.సైదమ్మ, ,సుమలత ,సుశీల ,నాగలక్ష్మి, వి. అశ్విని,నాగలక్ష్మి,చంద్రకళ,సిబ్బంది,విద్యార్థిని,విద్యార్థులు,పాల్గొన్నార

## సైదన్నా.... సలాం...!

## మా జనాల్ని సల్లంగా చూడన్నా ...!!

**జానపహాడ్ ఉర్సు లో మంత్రి ఉత్తమ్ తో కల్సి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ పూజలు**

**మిర్యాలగూడ, జనవరి 24,( ప్రజాజ్యోతి ):** మతసామరస్యం పాటిస్తూ నీ దర్గా కొస్తున్నారు.... వారం వారం మొక్కులు చెల్లిస్తున్నారు... పిల్లాపాపలకు నీ పేరు పెట్టుకుంటున్నారు... నా ప్రజలను సల్లంగా చూడు సైదన్నా అంటూ.. వేడుకున్నాడు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) జాన పహాడ్ దర్గా ఉరుసు మహోత్సవం సందర్భంగా శుక్రవారం మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి తో కలిసి ఉత్సవాలలో పాల్గొన్నారు. హైదరాబాద్ నుండి ఊరేగింపుగా వచ్చిన గంధం జానపహాడ్ గ్రామానికి



చేరుకోగా అక్కడినుండి మేళ తాళాలతో ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకువచ్చారు. అనంతరం దర్గాలో ముస్లిం పూజారులు



చేసిన ప్రత్యేక పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతసామరస్యానికి మారుపేరుగా ఉన్న జాన్ పహాడ్ దర్గా కు రెండు తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా ఇతర రాష్ట్రాల భక్తులు కూడా కుల మతాలకతీతంగా చేరుకొని ఉరుసు ఉత్సవంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆ ధైర్యపడవద్దు ప్రభుత్వ పథకాలు అందరికీ అందుతాయి

– కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు గిరెడ్డి మహేందర్ రెడ్డి



**రామారెడ్డి జనవరి 24 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గ్రామసభలలో జరుగుతున్న తెల్ల రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,బోనస్ లాంటి సంక్షేమ పథకాలు రానీ వాళ్ళు చాలామంది ప్రభుత్వాన్ని నిలదీయడం సరికాదు.ప్రజలు ఎవరూ కూడా అధైర్య పడకూడదు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చెందుతాయి దానితోపాటు ప్రభుత్వ అధికారులు అన్ని పరిశీలించి సహకరిస్తారు.జిల్లావ్యాప్తంగా మరియు నియోజకవర్గంలో చాలా గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలలో అన్యాయం జరిగిందని కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు బాధపడుతున్నారు. ఈ సమస్యను పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పునర్ పరిశీలించి తిరిగి ఇందిరమ్మ కమిటీలు వేయవలసిందిగా విజ్ఞప్తి చేయడం జరుగుతుందని.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటెలిజెన్స్ రిపోర్ట్ తెప్పించుకొని ఇందిరమ్మ కమిటీల యొక్క పనితీరును పరిశీలించవలసిందిగా కోరడం జరిగింది.ఒకవేళ విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకుపోతే రేపు భవిష్యత్తులో జరగబోయే స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది.దయచేసి ఇందిరమ్మ కమిటీలనుపునరుద్ధరించాలని కోరారు.ఇందిరమ్మ కమిటీలలో పార్టీకి పని చేయని కార్యకర్తలు ఉంటే వారిని గుర్తించి తిరిగి మరోసారి కమిటీని పునరుద్ధరించడం జరుగుతుందని పార్టీ ఆదేశానుసారం తెలపడం జరిగిందని అన్నారు.

## మాదిగ రిజర్వేషన్ పోరాట నూతన కమిటీ ఎన్నిక



**రామారెడ్డి జనవరి 24 (ప్రజా జ్యోతి):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రామారెడ్డి మండలంలోని గిద్ద గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకోనబడినది. అదేవిధంగా యూత్ కమిటీ మహిళా కమిటీ ను ఎన్నుకున్నారు.నూతన కమిటీ అధ్యక్షులుగా దుబ్బాక నారాయణ, ఉపాధ్యక్షులుగా బాబు, ప్రధాన కార్యదర్శిగా కాస్తారి శైలేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కార్యదర్శులు ఏడారపు నరసయ్య, యూత్ కమిటీ అధ్యక్షులు నవీన్, ఎన్నుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా నాయకులు, కార్యదర్శి కొత్తల యాదగిరి మాదిగా, బట్ట వెంకట్ రాములు, రామారెడ్డి మండల అధ్యక్షులు ఏనుగుర్తి రాజ నరసయ్య, మండల ఉపాధ్యక్షులు మహిళా అధ్యక్షురాలు బాణాపురం లావణ్య, రామారెడ్డి గ్రామ అధ్యక్షులు ముట్లకుఎల్లయ్య, తదితరులు కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఆవాస ప్రాంత పాఠశాల పిల్లలకు ఆటల పోటీ లు



**రామారెడ్డి జనవరి 24 (ప్రజా జ్యోతి):** రామారెడ్డి మండల కేంద్రంలోని ఉప్పల్వాయి గ్రామానికి చెందిన ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలను గుర్తించి ఆవాస ప్రాంత పాఠశాలలో పిల్లలకు విద్యాబోధనలు నేర్పుతున్న సందర్భంగా జనవరి 26 రిపబ్లిక్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని పిల్లలలో మానసిక ఉల్లాసానికి ఆవాస ప్రాంత పాఠశాల పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆనంద్ రావు, సి అర్ పి మహమూద్, వివి సువర్ణ, బట్టి, సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ ఉద్యోగులను కన్వర్షన్ చేయాలి




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** పర్మనెంట్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న ఆర్టిజన్స్ ని వెంటనే కన్వర్షన్ చేయాలని ప్రభుత్వాన్ని ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత అధ్యక్షురాలు అనిత డిమాండ్ చేశారు. శుక్రవారం ఐదవ రోజు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉన్న నిజామాబాద్ విద్యుత్ సర్కిల్ ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్షల ను ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత అధ్యక్షురాలు అనిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వము ఆర్టిజన్స్ ని రెగ్యులర్ చేస్తామని చెప్పి రెగ్యులర్ చేయలేదని, ఆర్టిజన్స్ కి మోసం చేసిందని, ఆర్టిజన్స్ ని విద్యార్హతలను బట్టి కన్వెన్షన్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు, ఉపముఖ్యమంత్రికి ఆర్టిజెన్సీ కన్వర్షన్ చేయాలని వినతి పత్రాలు అందజేశామన్నారు. ఈ ప్రభుత్వము ఆర్టిజన్స్ విద్యుత్ సంస్థలలో గత 15, 20 సంవత్సరాలు నుండి పని చేస్తున్న వారిని కన్వెన్షన్ చేసి వారి న్యాయమైన కోరికల్ని నెరవేర్చే విధంగా ప్రభుత్వం ఆలోచించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అనిత, జిల్లా కమిటీ సభ్యురాలు మాధవి, జేఏసీ కన్వీనర్ బట్టు గంగాధర్, రవి, కిరణ్,మురళి, థామస్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభ అంతా రసాభాస..?

### ప్రత్యేక అధికారి చొరవ శూన్యం
### అధికారులను నిలదీసిన గ్రామస్తులు
### నిరాశతో లబ్ధిదారులు
### సర్వే సరిగ్గా లేదు అని లబ్ధిదారుల ఆవేదన






**రామారెడ్డి జనవరి 24 (ప్రజా జ్యోతి):** రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వహించారు. ఈ యొక్క సభలో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు. సర్వే ఆధారంగా ఆయా శాఖలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ప్రజలకు చదివి వినిపించారు. గ్రామ సభలో వ్యవసాయ శాఖ ఏఈఓ రాకేష్ సర్వే నివేదికను చదివి వినిపించడం జరిగింది. తదుపరి ఈ యొక్క పంటల సర్వేలో ఏవైనా పొరపాట్లు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని సభా ముఖంగా తెలిపారు. తదుపరి గ్రామ సెక్రెటరీ క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సర్వే ఆధారంగా ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల నివేదిక, ఇందిరమ్మ ఇండ్ల జాబితా చదివి వినిపించారు. ఇదే క్రమంలో అర్హులైన లబ్ధిదారులు? తమ పేర్లు నివేదికలో పొందుపరచలేదని సర్వే సరిగ్గ నిర్వహించలేదని కొందరు పేర్లు వచ్చాయి. మరికొందరు పేర్లు రాలేవని, వాగ్వాదానికి దిగారు. తదుపరి గ్రామ సభ రసాభాసగా తయారైంది. ఈ క్రమంలో ప్రత్యేక అధికారులు చొరవ చూపి ప్రజలకు నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు. ఈ విషయంపై లబ్ధిదారులు ఆవేదన తో ఉన్నత స్థాయి అధికారులను నిలదీశారు. లబ్ధిదారులు ఈ విషయంపై మాట్లాడుతూ కొందరికి రుణమాఫీ కాలేదని, మరి కొందరు రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర వాటిపై అర్హులై ఉండి కూడా పేర్లు గుర్తించకపోవడం పై మండిపడ్డారు. ఈ విషయంపై అధికారులు స్పందించి లబ్ధిదారులకు నచ్చ చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం శూన్యం కావడంతో పోలీస్ పహారా మధ్య మరో కొంత సమయం కేటాయించి లబ్ధిదారులకు నచ్చ చెప్పే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇదే గ్రామ సభలో అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని, తదుపరి గ్రామపంచాయతీలో దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ సువర్ణ, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో తిరుపతిరెడ్డి, సెక్రెటరీ నరేష్, ఏ ఈ ఓ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ



**రాజంపేట (బాన్సువాడ) జనవరి 24 (ప్రజా జ్యోతి) :** జిల్లా మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం వారు నిర్వహించిన బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జాతీయ బాలికల దినోత్సవం వేడుకలను బాన్సువాడ ఆశ్రమ పాఠశాలలో నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి, బాలికల ప్రతిభను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతను చాటిచెప్పారు. కార్యక్రమంలో ఆగ్రో చైర్పర్సన్ కాసుల బాలరాజు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఏ. ప్రమీల మేడం, ముఖ్య నాయకులు, అధికారులు, సి.డబ్ల్యూ.సి మెంబర్ స్వర్ణలత, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, మహిళా సాధికారత సిబ్బంది, సఖి సిబ్బంది, ఐసిపిఎస్, చైల్డ్ లైన్ సిబ్బంది, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం బాలికల హక్కులు, వారి భవిష్యత్తు అభివృద్ధిపై ప్రజల్లో అవగాహన పెంచడంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషించింది.

## ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలి

. . . బాలికలు ధైర్యంగా ఉండాలి

. . . జిల్లా జడ్జి సునీత కుంచాల




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** బాలికలు ధైర్యంగా ఉండాలని, ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని జిల్లా జడ్జి సునీత కుంచాల సూచించారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులతో కలిసి జిల్లా కోర్టు నుంచి ధర్నా చౌక్ వరకు ర్యాలీ నిర్వహించగా న్యాయమూర్తి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆరోగ్యంతో పాటు ఇతర సమస్యలు ఏవి ఎదురైనా ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు చెప్పాలని, నెలసరి సమస్యలపై చర్చించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. డీసీపీ బస్వారెడ్డి మాట్లాడుతూ బాలికలు ఇందిరాగాంధీ ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. ఎలాంటి సమస్యలున్నా 1098 కు ఫోన్ చేయాలని సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలిక ల కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టాయని,వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. న్యాయమూర్తి పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుండే పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఉన్నత స్థాయి లో ఉండడానికి ప్రయత్నం చేయాలన్నారు. బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లా జడ్జి కుంచాల సునీతను ఆదర్శంగా తీసుకోవాలని, అభివృద్ధి పథాన అడుగులు వేస్తూ సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం అర్సపల్లి,గుండారం,మల్లారం, సిర్నాపల్లి పాఠశాలల విద్యార్థినులకు దాతల సహకారంతో సానిటరీ నాప్కిన్ లు అందజేశారు. కార్యక్రమంలో బీసీటీయూ వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టాల రామకృష్ణ,ఉపాధ్యక్షులు విజయ్ కుమార్,మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి,గౌరవ సలహాదారు రమణస్వామి ం,సత్యనారాయణ,విజయ్ కుమార్,రాజ్ కుమార్ సుబేదార్, న్యాయవాదులు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో నగర సుందరీకరణ

నగర మేయర్ నీతూ కిరణ్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** అందరి సహకారంతో నిజామాబాద్ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దామని నగర మేయర్ నీతూ కిరణ్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలోని ఛాంబర్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ మళ్ళీ అవకాశం వస్తే ప్రజలకు మరింత సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని,ఈ నెల 27 న మా పాలన పూర్తవుతుందని,మా పాలనలో ప్రజలకు ఏం చేశామో అన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని ముఖ్య ఉద్దేశ్యంతో మీడియా సమావేశం ఏర్పాటు చేశామన్నారు. అభివృద్ధి కోసం సహకరించిన మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్తా,జీవన్ రెడ్డి,బాజిరెడ్డి,మాజీ ఎమ్మెల్సీ డి.రాజేశ్వర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఎన్నో ఏళ్లుగా ఆగిపోయిన మున్సిపల్ కార్యాలయాన్ని మా పాలన పూర్తి చేశామని గుర్తు చేశారు. కౌన్సిల్ హాల్ ను అద్భుతంగా నిర్మించామన్నారు. రఘునాథ చెరువును నిజామాబాద్ ప్రజలకు బహుమతిగా ఇచ్చామని, రఘు నాథ చెరు వుకు ఎన్నో డిజైన్లు చేసి నిర్మాణానికి తుది రూపం ఇచ్చామని,ఆహ్లాదం కొరకు రఘునాథ చెరువును మినీ ట్యాంక్ బండ్ గా రూపొందించామన్నారు.నగరంలో ప్రజల ఆరోగ్యం కొరకు పార్కులలో ఓపెన్ జీమ్,రైల్వే కమాన్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు అర్ యు బీ నిర్మించిన ఘనత మాది మాకే దక్కిందన్నారు. నగర అభివృద్ధి లక్ష్యంగా పార్టీలకతీతంగా అన్ని డివిజన్లో సిసి రోడ్లు,డ్రైనేజీలు నిర్మించామన్నారు.ఇంటింటికి నల్ల నీరు ఇచ్చేందుకు కృషి చేశామని,నాగారం లో కోటిన్నర రూపాయలతో నల్ల కలెక్షన్లు ఇచ్చామని,పారిశుద్ధ సమస్యలను పరిష్కరించేందుకు 330 మంది కార్మికులను,కొత్త వాహనాలను తీసుకోవడం జరిగిందని,నగర సుందరీకంలో భాగంగా 20 కిలోమీటర్ల మేర సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేశామన్నారు. నగరంలో అనేక వైకుంఠధామాలు నిర్మించామని,నగరంలో ఐటిఎఫ్ నిర్మించి యువతకు ఉపాధి కల్పించామన్నారు. స్మార్ట్ సిటీకి లాగా నిజామాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసుకున్నమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉమారాణి, యమున ఉన్నారు.

# లబ్ధిదారుల ఎంపిక పారాధర్శకంగా జరగాలి





## అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** 28వ డివిజన్ గాజుల్ పేట ప్రజా పాలన వార్డ్ సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు...ఇందిరమ్మ ఇండ్ల పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గనికి సంవత్సరానికి 3500 ఇండ్లు ఇస్తామని మొదటి విడుత కింద జాగా ఉన్న లబ్దిదారులకు 5 లక్షల ఆర్థిక సహాయం అందించే కార్యక్రమాన్ని స్వాగతిస్తున్నాం అన్నారు.డివిజన్ల వారిగా జరిగే లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నుండి వచ్చిన జాబితాలో అవకతోవకలు జరిగినట్లు తన దృష్టికి వచ్చిందని వాటిని వార్డు సభలో అధికారులు, కమిటీ సభ్యులు సరి చేయాలనీ అర్హులైన లబ్దిదారులకు మాత్రమే పార్టీలకు అతితంగా ప్రజలకు అందించాలన్నారు. అర్బన్ నియోజకవర్గంలో గత పదేళ్ల నుండి ఒక్క ఇండ్లు కూడా అర్హులైన వారికీ చెందాలేదని రాష్ట్ర ప్రభుత్వం 3500 ఇండ్లతో పాటు మరో 3500 ఇండ్లు కేటాయించి జాగా లేని వాళ్లకు ప్రభుత్వ స్థలంలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.కొత్త రేషన్ కార్డు గత ప్రభుత్వం హయాంలో కొత్త రేషన్ కార్డు లేక చాలా మంది గరిబోళ్ళు సంక్షేమ పథకాలకు దూరం అయ్యారని అన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చే ప్రతి సంక్షేమ పథకానికి రేషన్ కార్డు ప్రామాణికం కాబట్టి అర్హులైన వారందరికీ ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ చేయాలనీ సూచించారు.గత ప్రభుత్వం మాదిరిగా పేరుకు మాత్రమే పథకాలు ప్రవేశపెట్టకుండా త్వరత గతిన లబ్దిదారుల అందరికి సంక్షేమ ఫలాలు అందించలని డిమాండ్ చేసారు.గత ప్రభుత్వంలాగే ప్రజలను మబ్బేపెట్టాలానే ఉద్దేశంతో కేవలం లబ్దిదారుల ఎంపిక జాబితాకే పరిమితం చేసే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేయాలనుకుంటే ప్రజల తరుపున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్, స్థానిక కార్పొరేటర్ ఇల్లేందుల మమత % ప్రభాకర్, బిజెపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బీరప్పల జాతర సందర్భంగా గుడి వద్ద బోరు వేయించిన కాంగ్రెస్ నాయకులు




**అందోలు, జనవరి24 (ప్రజాజ్యోతి):**బీరప్పల జాతర సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గొల్లకురుమ సంఘ సభ్యుల కోరిక మేరకు గుడి వద్ద శుక్రవారం బోరు వేయించారు. అందోలు మండలం రాంసాన్ పల్లి గ్రామంలో ఈ నెల 2వ తేది నుండి 15వ తేదీ వరకు బీరప్పల జాతర నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గొల్ల కురుమ సంఘ నాయకులు బీరప్పల జాతర నిర్వహించే బీరప్పల గుడి వద్ద నీటి సదుపాయం లేదని, నీటి సదుపాయం కల్పించడానికి బోరు వేయించాలని గ్రామ కాంగ్రెస్ నాయకులను కోరగా ఈ శుక్రవారం బోరు వెల్ ను వేయించారు. గుడి వద్ద వేయించిన బోరులో నీరు సంవృద్ధిగా పడడంతో గ్రామస్తులంతా సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మంచి చేయాలనే సంకల్పంతో పనులు చేస్తే ఆ భగవంతుడు కూడా సంతోషించి, అనుగ్రహిస్తాడని అందుకు నిదర్శనం ఈ రోజు వేయించిన బోరులో నీరు సంవృద్ధిగా పడడం అన్నారు. మన గ్రామంలో జరిగే బీరప్పల జాతర అందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. జాతరకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో గొల్లకురుమ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ పథకాలు అందాలి



ఎమ్మెల్యే సునీత రెడ్డి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 24:** ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు ల విషయంలో లబ్ధిదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అధికారులు సరైన సమాధానం చెప్పకుండా గ్రామ సభలో వందల పేర్లు చదువుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. రైతు రుణమాఫీ 30 శాతం కూడా కాలేదని రైతులకు భారంగా మారిందన్నారు. కుల గణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు ఇవ్వడంతో అర్హత ఉన్న వారికి కూడా రేషన్ కార్డులు అందడం లేదన్నారు. ఆత్మీయ భరోసాపై ఆంక్షలు పెట్టి లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి లబ్ధి చేకూరేలా అధికారులు పనిచేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామా గౌడ్, దుర్గారెడ్డి, ప్రవీణ్ కుమార్, రాజు నాయక్, యువ నాయకుడు పోల నవీన్ కుమార్, మంగళపర్తి సందీప్, రాములు, శేఖర్ గుప్తా, అమర్ సింగ్, అమర్ సింగ్, మాధవరెడ్డి, బీస పురుషోత్తం , శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు, రాయగిరి, సం గప్ప, రుద్రప్ప, రవి సాగర్, సుధాకర్, రాజశేఖర్, టిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

## ఆత్మీయ భరోసా వర్తింపజేయాలి



ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోతరాజు ప్రవీణ్ మాదిగ

**చిన్నకోదూర్ ,జనవరి 24 (ప్రజా జ్యోతి):**మల్లన్న సాగర్ నిర్వాసితులకు ఇంద్రమ్మ ఆత్మీయత భరోసా పథకాన్ని వెంటనే వర్తింపజేయాలి.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోతురాజు ప్రవీణ్ మాదిగ మాట్లాడుతూ మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. సర్వం కోల్పోయిన భూనిర్వస్తులను ప్రత్యేక కేటగిరీ కింద గుర్తించి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వెంటనే వర్తింప చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షాన ఎమ్మార్పీఎస్ ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల లక్ష్మణ్ మాదిగ ,ఎంఎస్పి గ్రామ శాఖ అధ్యక్షులు బెజ్జంకి. రాజు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నల్వాల వెంకటేష్, ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు కర్రె .మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ క్రైమ్ సదస్సు

**జహీరాబాద్, జనవరి 24( ప్రజా జ్యోతి న్యూస్ )** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూచి నెల్లి లో తేదీ 24 జనవరి 2025 నాడు ఏర్పాటుచేసిన సైబర్ క్రైమ్ సమావేశానికి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.మనయ్య అధ్యక్షతన ముఖ్యఅతిథిగా చిరాక్ పల్లి సబ్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి గారు విచ్చేసి నారు .ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనయ్య మాట్లాడుతూ మా పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులు విద్యను అభ్యసించుచున్నారు. అందులో బాలికలు ఎక్కువ శాతం ఉన్నారన్నారు. మా పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినా కూడా కొందరు ఆకతాయిలు పాఠశాల ఆస్తులను ధ్వసం చేస్తూ పాఠశాల పరిసరాలను పాఠశాల సమయం తర్వాత అపరిశుభ్రం చేస్తున్నారు. కొందరు తీరా పాఠశాల జరుగుచున్న సమయంలోనే మా పాఠశాల ప్రధాన ద్వారం ముందు క్రికెట్ ఆడుతున్నారు. దీనివలన పాఠశాల విద్యా బోధనకు ఆటంకం కలుగుతుందని చిరాక్ పల్లి సబ్ ఇన్స్పెక్టర్ కె రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కె రాజేందర్ రెడ్డి చిరాక్ పల్లి సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఈ రోజుల్లో సైబర్ క్రైమ్ ఎక్కువగా పెరుగుతుందన్నారు. విద్యార్థులైన మీరు



ఇన్స్టాగ్రామ్ మరియు ఫేస్బుక్ లాంటివి వాడకుండా జాగ్రత్త పడాలన్నారు. అందులోనే ఎక్కువగా బాలికలు మోస పోతున్నారు అని అన్నారు. దీనితో పాటు బాలురు చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారు.మీరు గుట్కా. గంజాయి మద్యపానం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. వాటి వల్ల చిన్న వయసులోనే జీవితాలు నాశనం అయిపోతాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. మరి ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులతో మమేకమై తన చిన్ననాటి చదువుకున్న రోజులను విద్యార్థులతో పంచుకున్నారు. బాలికలకు గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. బాలికలకు ఎవరైనా బాల్యవివాహాల గురించి ప్రోత్సహిస్తే 100 మరియు 1930 నెంబర్లకు ఫోన్ చేసి మా దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ మధ్య



బాలురు 18 సంవత్సరాలు నిండక ముందే బైక్ రైడింగ్ లు ఎక్కువగా చేస్తున్నారు.అలా చేయడం చట్టరీత్య నేరం. అలా చేస్తూ పోలీసులకు పట్టు బడితే శిక్ష పడుతుందన్నారు. ఈ సమావేశం ముగింపులో పాఠశాల హిందీ ఉపాధ్యాయులు సంజీవ్ కుమార్ మాట్లాడుతూ మీరు మా పాఠశాలలో అడుగు పెట్టగానే మా విద్యార్థిని విద్యార్థులు చాలా ఆనందం, సంతోషం వ్యక్తపరిచారన్నారు. మీరు ఇచ్చిన ఈ స్ఫూర్తి మా పాఠశాల విద్యార్థిని విద్యార్థు లలో మార్పు తీసుకురావడానికి మేమంతా కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.మనయ్య తో పాటు లాలయ్య గోపాల్ సురేష్ బాబు మై బలి సంజీవ్ కుమార్ శ్రీ లక్ష్మి నారాయణ మరియు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలో రసాబాస

అర్హులందరికి సంక్షేమ పథకాలు

మండల వ్యవసాయధికారి శ్వేత కుమారి

**కొల్చారం (ప్రజాజ్యోతి)** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ప్రత్యేకాధికారీ మండల వ్యవసాయాధికారి శ్వేత కుమారి అన్నారు శుక్రవారం పైతర గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ అధికారులు నిర్వహించారు.ఈసందర్భంగా ప్రత్యేకాధికారి శ్వేత కుమారి మాట్లాడుతూ, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల, మంజూరు కోసం ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తూ పేద ప్రజలకు లబ్ధి చేకూర్చాలని లక్ష్యంతో ముందుకెళ్తుందని తెలిపారు.ఎలాంటి వ్యవసాయ భూమి లేకుండా 2023-2024లో కనీసం 20 రోజులపాటు ఉపాధి హామీల్లో పనులు చేసి ఉన్న వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ 12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద పంపిణీ



చేయడం జరుగుతుందన్నారు . రైతు భరోసా కింద ఈనెల 26వ తేదీ నుండి రైతుల అకౌంట్లో డబ్బులు వేయడానికి ప్రభుత్వం సిద్ధం చేసిందనిన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రోజా, పంచాయతీ కార్యదర్శి మహేష్, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ఎల్లుగారి శ్రీనివాస్ రెడ్డి, కుమ్మరి భూమయ్య, యాదవ రెడ్డి, కుమ్మరి శివకుమార్, కార్తీక్ రాజ్ , మాడబోయిన శేఖర్, బోయిని అంతయ్య, పుట్టి శివ ,కుమ్మరి ప్రవీణ్, దూదేకుల ఇబ్రహీం, షాదుల్లా, మరెల్లి ప్రభాకర్, సొంగ గణేష్ , చిప్ప రాజు, తదితరులు ఉన్నారు.

## అభివృద్ధికి కేరాఫ్ గా మెదక్ ను తీర్చిదిద్దుతా





- 146 లక్షల వయ్యంతో జంతు జన్మకేంద్రం, స్ట్రీట్ వెండార్ మార్కెట్
- మైనార్టీ కమ్యునిటీ హాల్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే
- 50 లక్షల వ్యయంతో సబ్ సెంటర్, సిసి డ్రైన్, బిసి కమ్యూనిటీ హాల్ ల
- నిర్మాణాలకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

**మెదక్ (ప్రజాజ్యోతి )** మెదక్ నియోజక వర్గాన్ని అభివృద్ధిలో ముందు వరసులో ఉంచుతానని శాసనసభ్యులు మైనం పల్లి రోహిత్ స్పష్టం చేశారు.మెదక్ పట్టణంలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు మరియు శంఖుస్థాపన కార్యక్రమాలను మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ప్రారంభించారు. మొదటగా 5వ వార్డు లోని దుబ్బతోటలో జంతు జన్మ కేంద్రాన్ని 84 లక్షల రూపాయల వ్యయంతో ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా 21వ వార్డు పోస్టాఫీసు వెనుకాల స్ట్రీట్ వెండార్ మార్కెట్ ను 42 లక్షల రూపాయల వ్యయంతో ప్రారంభించారు. అనంతరం 14వ వార్డులోని తొల్లబస్తీలో మైనార్టీ కమ్యునిటీ హాల్ ను 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన దానిని ప్రారంభించారు. అంతే కాకుండా మరో 50 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. 14వ వార్డులోని తొల్లబస్తిలో సబ్ సెంటర్ కు 20 లక్షల రూపాయల వ్యయంతో శంఖుస్థాపన చేశారు. కాగా 23వ వార్డులోని శివాలయం దేవాలయం ప్రక్కన సిసి డ్రైన్ మరియు బిసి కమ్యునిటీ హాల్ కు 15 లక్షల వ్యయంతో పనులకు శంఖుస్థాపన చేశారు. అనంతరం 28వ వార్డు కోలిగడ్డలోని హనుమాన్ దేవాలయం వద్ద సిసి రోడ్డు మరియు ఆర్.సి.సి. స్లాబ్ పనులకు 15 లక్షల రూపాయల వ్యయంతో శంఖుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ మెదక్ నియోజక వర్గాన్ని అభివృద్ధిలో ముందు వరసులో ఉంచుతానని ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా రాబోయే రోజుల్లో మరింతగా మెదక్ ను అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, కౌన్సిలర్ లు దాయర లింగం, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, ఆవారి శేఖర్, లక్ష్మినారాయణ గౌడ్, రాగి అశోక్, వసంత్ రాజ్, ప్రవీణ్ గౌడ్, మహ్మద్ సమీ, కాంగ్రెస్ పార్టీ నాయకలు బొజ్జ పవన్, ముజాంబిల్, మందుగుల గంగాధర్, ఉమర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయలు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హాపీజ్ మోల్సాబ్, దాయర రవి, అమర్, శివరామక్రిష్ణ, సూఫి, పురం వెంకట నారాయణ, భూపతి, తాహేర్ లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

**టియుడబ్ల్యుజెయు క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా. రోహిత్...** మెదక్ పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ శుక్రవారం టియుడబ్ల్యుజెయు నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

## ఈనెల 25న ఛలో సిద్దిపేట్



**చిన్నకోదూర్ , జనవరి 24 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ఈనెల 25నఛలో సిద్దిపేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని .ఎమ్మెస్పీ జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమానికి ఈనెల 25న మందకృష్ణ మాదిగ సిద్దిపేటకు రావడం జరుగుతుంది .కావున గ్రామాలలోని ప్రతి ఒక్కరు భారీ పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోతరాజు ప్రవీణ్ మాదిగ, ఎమ్మెస్పీ గ్రామ శాఖ అధ్యక్షులు బెజ్జంకి. రాజు మాదిగ , అధికార ప్రతినిధి మిట్టపల్లి పరశురాములు మాదిగ, సలహాదారులు కర్ర .మాణిక్యం మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు శశికుమార్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## చందాపూర్ లో ప్రశాంతంగా గ్రామసభ



**తోగుట జనవరి24 (ప్రజా జ్యోతి)** :మండల్ చందాపూర్ గ్రామ పంచాయతీలో శుక్రవారం గ్రామసభ ప్రశాంతంగా నిర్వహించారు. ఈ గ్రామ సభలో లో రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలపై గ్రామ సభలలో లబ్ధిదారులనుంచి వచ్చే దరఖాస్తులు స్వీకరించారు.తొగుట ఎమ్మార్వో శ్రీకాంత్, అర్ ఐ. అశోక్ రాజ్.టెక్నికల్ అసిస్టెంట్ తిరుపతి రెడ్డి. ఏఈఓ. సాయి కుమార్. పంచాయితీ కార్యద్శి శ్యామల. గ్రామ మాజీ సర్పంచ్ బొడ్డు నర్సిం లు.అంగన్వాడీ టీచర్ జ్యోతిర్మయి. ఆశా వర్కర్, రాజ కళ ఫీల్డ్ అసిస్టెంట్ కవిత. వివో లీడర్ రమ్య సి. ఏ స్వర్ణలత. లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల కోసమే గ్రామ సభల హై డ్రామా

-పేదలకు అన్యాయం జరిగితే సహించేది లేదు

మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట జనవరి24 (ప్రజా జ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల లో ప్రజలను పక్కదారి పట్టించడానికే కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ పహారాలో గ్రామ సభల పేర హైడ్రామా చేస్తున్నారని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ధర్నా చౌక్ ఎత్తేస్తే, తిరిగి పునరుద్ధరణ చేసిన సీఎం రేవంత్ రెడ్డి పోలీస్ పహారాలో గ్రామ సభలు నిర్వహిస్తున్నాడని, ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ లేకుండా చేస్తున్నాడన్నారు..ఆరు గ్యారెం టీల పేరుతో 13 హామీలిచ్చిన ప్రభుత్వం ప్రజాపాలనలో తీసుకున్న దరఖాస్తులు ఎక్కడికి పోయాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు అతీ తంగా పేదలకు పథకాలు అందించాలని, పక్షపాత ధోరణితో వ్యవహరించ వద్దని ప్రభుత్వానికి సూచించారు. అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నారని, నాయ కులు ఒత్తిడికి తలొగ్గి పనిచేస్తున్నారని ఆరోపించారు. గ్రామసభల్లో ప్రజలు సంక్షేమ పథ కాల కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని, అనేక గ్రామాల్లో సభలను అడ్డుకున్నట్లు తెలి పారు. నియోజకవర్గం కు 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్న ప్రభుత్వం, గ్రామాలలో 300-400 ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు లీస్ట్ చదవడం ప్రజలను పక్కదారి పట్టించడమే అవుతుందన్నారు.. కెసిఆర్ హయాంలో పైరవీలకు తావు లేకుండా ఆన్లైన్ ద్వారా రాజకీయాలకు అంతీతంగా సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని గుర్తు చేశారు..గత ప్రభుత్వం లో పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని దుష్ప్రచారం చేస్తున్నారని, 647000 రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని, పౌరసరఫరాల శాఖ ద్వారా వివరాలు తెచ్చుకోవాలన్నారు.. గతంలో ఇందిరమ్మ ఇళ్ల లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, డబ్బులు, సిమెంట్ బస్తాలు అమ్ముకున్నారని, నేడైనా అవినీతి కి ఆస్కారం లేకుండా అర్హులకు అందేలా చూడాలని కోరారు..ఎన్నికల్లో ఇచ్చిన 6గ్యారంటీలతో పాటు 420 హామీలు అమలు చేయాలన్నారు..అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందకుంటే పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. కెసిఆర్ హయాంలో మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్ట్ లు నిర్మించి, ప్రధాన కాలువలు పూర్తి చేసి గోదావరి జలాలు తీసుకురావడం జరిగిందన్నారు.చిన్న కాలువలు పూర్తి చేసి పంట పొలాలకు నీళ్లు అందివ్వాలని ఏడాది కాలంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు ప్రభుత్వం ద్రుష్టి కి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు.. యాసంగి లో ఒక్క ఎకరం ఎండినా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవకతవకలు

గ్రామ సభలో గందరగోళం

అధికారులను నిలదీసిన ప్రజలు

**కొల్చారం( ప్రజాజ్యోతి )**ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అవకతవకలు జరిగాయని అర్హులైన లబ్ధిదారులు ఆరోపిస్తూ ఆందోళనకు చేపట్టారు . మండల కేంద్రం కొల్చారంలో శుక్రవారం నాడు తహసీల్దార్ అధ్యక్షతన ప్రజాపాలన గ్రామసభలో ప్రజలు అయనతో వాగ్వాదానికి దిగారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాల గురించి వివరించారు. కాగా ఇందిరమ్మ ఇండ్లు సంబంధించిన 549 మంది లబ్ధిదారుల పేర్లను తహసీల్దార్ చదువుతుండగా ఇండ్లు ఉన్న వారికే ఇండ్లు మంజూరు చేస్తున్నారంటు అర్హులైన




నిరుపేదలకు సంబంధించిన పేర్లు లిస్టులో లేకపోవడంతో ఆగ్రహానికి గురయ్యారు.9 వందల పై చిలుకు ఇండ్లను సర్వే చేసిన మిగతావి పేర్లు జాబితాలో ఎందుకు రాలేవని అధికారులపైకి దూసుకెళ్లారు.పంచాయతీ కార్యదర్శి అంజయ్య ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన జాబితాలో అనర్హులను చేర్చారని అర్హులైన వారు అసహనం వ్యక్తం చేస్తూ పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.తదనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ కూడా విడతల వారిగా ఇండ్లు మంజూరు అవుతాయని జాబితా లో పేర్లు లేని మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశం లో ఏపీవో మైపాల్ రెడ్డి,చైర్మన్ మనోహర్,నాయకులు దేవన్న గారి శేఖర్,రాజగౌడ్, ప్రభాకర్,ముత్యం ప్రవీణ్,గ్యాస్ కృష్ణ,చిన్న రాములు చింతల యాదగిరి,సంతోష్, సంఘామేశ్వర్, చెన్నయ్య,మహేశ్వర్ రెడ్డి భాస్కర్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# "వేల గొంతులు - లక్ష డప్పుల" మహాప్రదర్శనను విజయవంతం చేద్దాం

: బీసీ నేత దరువు అంజన్న

మూడు దశాబ్దాలుగా అలుపెరుగని ఉద్యమాలు నిర్మించిన మందకృష్ణ మాదిగ పోరాటం చిరస్మరణీయం

మేకల నరసింహ మాదిగ రాష్ట్ర డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు

ఫిబ్రవరి 7న మాదిగల పోరాటానికి సంఘీభావంగా బీసీలు అణగారిన వర్గాల ప్రజలు సంకకు డప్పేసుకుని హైదరాబాద్ కు తరలాలి



**కుత్బుల్లాపూర్ జనవరి 24(ప్రజా జ్యోతి ):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలంలోని గాజులరామారం చౌరస్తాలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సీనియర్ నాయకులు ఇందూరం తిరుపతి మాదిగ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన, గాజులరామారం మాదిగ బస్తీ లలో తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బిసి కవులు, కళాకారులు, మేధావుల,ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ దరువు అంజన్న, రాష్ట్ర డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు మేకల నరసింహ మాదిగ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పోరాటం సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనమని, భారత అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టు తీర్పుకనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని కోరుతూ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న తలపెట్టిన వేయి గొంతులు, లక్ష డప్పుల దండోరా సంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమానికి మాదిగలు ఉపకులాల, మేధావులు సంపండ వర్గాల ప్రజలు పోరాటానికి సంకకు డప్పేసుకుని హైదరాబాద్ కు రావాలని దరువు అంజన్న అన్నారు. అదేవిధంగా మేకల నరసింహ మాట్లాడుతూ. న్యాయమైన పోరాటానికి సమాజం మద్దతుగా నిలవాల్సిన బాధ్యత మనమీద ఉన్నదని, అందుకోసం మనం కూడా దండోరా పోరాటానికి సంఘీభావంగా సంకకు డప్పు వేసుకొని తరలాలని బీసీ, ఎస్సీ, యస్ టి, మైనార్టీలకు కోరారు. ఈకార్యక్రమంలో మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ డప్పు రామస్వామి, మేడ్చల్ జిల్లా ఎం జె ఎఫ్ కన్వీనర్, జోగు వెంకట్, దళిత సంఘాల ఐక్య వేదిక చైర్మన్ బుదల విజయ్ భాస్కర్ మాదిగ దుండిగల్ దళిత సంఘాల ఐక్య వేదిక చైర్మన్ దుడ్డు రాహుల్ మాదిగ,మంచింటి ఆంజనేయులు, సిలువేరు శ్రీనివాస్ మాదిగ, బూరు రవి మాదిగ, మేకల నర్సింహా, రసమళ్ళ యాదగిరి మాదిగ, ముత్యపగా లక్ష్మణ్, ముత్యపగా శ్రీశైలం మాదిగ, తలారి చైతన్య మాదిగ, తోకల చిరంజీవి, సిరిపెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మంచు దుప్పటి కప్పుకున్న హయత్ నగర్



**అబ్దుల్లా పూర్ మెట్టు జనవరి 24( ప్రజా జ్యోతి)** హయత్ నగర్ మండల కేంద్రం మొత్తం మంచు దుప్పటి కప్పుకున్న మాదిరి ఒక్కసారిగా వాతావరణం మొత్తం మారిపోయింది. గురువారం తెల్లవారుజామున మొదలుకొని సుమారు ఉదయం 8:30 నిమిషాల వరకు మంచు కురుస్తూ వాతావరణం మొత్తం మబ్బుగా మారిపోయింది. దీంతో రోడ్లపై రాకపోకలు కొనసాగించే వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ఉదయం 8:30 గంటలకు సైతం రోడ్లపై మంచు కప్పి ఉండడంతో వాహనదారులు తమ వాహనాలకు లైట్లు వేసుకొని రోడ్లపై ప్రయాణించడం కనిపించింది.హయత్ నగర్ నుండి కుంట్లూర్ రోడ్డులో ఈ దృశ్యం కనిపించింది.

## కొంపల్లి మున్సిపల్ పట్టణ నూతన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి గోపాల్ రెడ్డి సన్మానించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్




**కుత్బుల్లాపూర్ జనవరి 24(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద కొంపల్లి మున్సిపల్ పట్టణ నూతన మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు చల్ల మాధవి గోపాల్ రెడ్డి శాలువాతో సన్మానించారు... అనంతరం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ రోజువారి కార్యక్రమంలో భాగంగా తన నివాసం వద్దకు వచ్చిన ప్రజల సమస్యలు విని వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు...ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లేబర్ సెల్ ప్రెసిడెంట్ కందడి సుదర్శన్ రెడ్డి, కొంపెల్లి పట్టణ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, గోపాల్ రెడ్డి,, గుంజ శ్రీనివాస్, బండి శ్రీనివాస్ గౌడ్, ఐలయ్య గౌడ్, కావలి గోపాల్, సంజీవ్ కుమార్, టైగర్ రాములు, నరసింహారెడ్డి, పరశురాములు, రామ్ చందర్, శ్యామల, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన అంగన్వాడి చిన్నారులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి , జనవరి 24 , ప్రజాజ్యోతి న్యూస్ ప్రతినిధి :-**అంగన్వాడి కేంద్రం భవనం పై పెచ్చులు ఊడి గాయపడిన అంగన్వాడి చిన్నారులను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం పరామర్శించారు.నారాయణఖేడ్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన అంగన్వాడి కేంద్రం నిర్వహించే భవనం పై కప్పు పెచ్చులూడి పడడంతో అంగన్వాడీ కేంద్రంలో చదువుతున్న ఐదుగురు చిన్నారులు గాయల పాలయ్యారు. వీరిని వెంటనే అధికారులు నారాయణఖేడ్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించారు. విషయం తెలిసిన కలెక్టర్ క్రాంతి వల్లూరు నారాయణఖేడ్ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారులను పరామర్శించారు.

చిన్నారులకు చిన్న గాయాలయ్యాయని వారికి మెరుగైన చికిత్స అందించడం జరిగిందని తెలిపారు. ముగ్గురిని డిశ్చార్జ్ చేయడం జరుగుతుందని, మిగతా ఇద్దరినీ అబ్జర్వేషన్ లో పెట్టి డిశ్చార్జ్ చేయడం జరుగుతుందని తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులతో కలెక్టర్ మాట్లాడారు.చిన్నారుల ఆరోగ్య పరిస్థితి బాగుందని ధైర్యం చెప్పారు.ఈ ఘటనపై విచారణకు ఆదేశించడం జరిగింది. బాధ్యులైన వారిపై కఠించారు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వెంట అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, బి డబ్ల్యు ఓ వసంతకుమారి, ఆర్డీవో అశోక్ చక్రవర్తి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేడు బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం

**తాండూర్ జనవరి 24 ప్రజా జ్యోతి:-** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండానే ప్రజా పాలన పేరుతో ప్రజలను మభ్య పెట్టేందుకు దరఖాస్తులను స్వీకరించి మాయలో పడిస్తుందని బిఆర్ఎస్ పార్టీ తాండూరు మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి పేర్కొన్నారు. దీంతో తాండూర్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసం వద్ద ప్రజా పాలన ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసంపై నేడు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశానికి తాండూరు మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు పాల్గొనాల్సిందిగా కోరారు. ఈ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని పేర్కొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లపూర్ జనవరి 24(ప్రజా జ్యోతి ) :** కుత్బుల్లపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ 26వ వార్డులో ఈరోజు సొంత నిధులతో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ గుడి ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ . అనంతరం వార్డులోని నూతనంగా నిర్మించబోయే కమాన్ మరియు బీరప్ప ఆలయం వద్ద నిర్మించనున్న ఆలయ మెట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద సహాయ సహకారాలతో ఎంతో అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 24 వ వార్డు కౌన్సిలర్ అర్కల అనంత స్వామి ముదిరాజ్, 24 వ వార్డు ప్రెసిడెంట్ గండిగూడెం రమేష్ ముదిరాజ్, మరియు కుర్మ సంఘం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు...

## హజరత్ మహబూబ్ సుభాని ఉర్సుకు భారీగా తరలిరండి



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 24( ప్రజా జ్యోతి)** దశాబ్దాల కాలంగా భక్తుల చేత విశేషంగా పూజలందుకుంటూ దినదిన అభివృద్ధి చెందుతున్న నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం అంగడి కుర్మపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహిస్తున్న హజరత్ మహబూబ్ సుభాని 67వ ఉర్సు షరీఫ్ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు ఎస్.కే. గోరేమియా,షేక్ ఉమర్ పాషా భక్తులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఒంటెపై కుర్మా పల్లి గ్రామంలో ఒంటెపై ఊరేగింపుగా సందల్ గంధం తీయడం జరిగిందని, నేడు తాజ్ దారే వలియా జెండాల కార్యక్రమం నిర్వహిస్తామని, రేపు కందూరు తీయడం జరుగుతుందని, ప్రతి సంవత్సరం కన్నుల పండుగ నిర్వహించే ఉర్సు షరీఫ్ కు భక్తులు భారీగా తరలిరావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ప్రజా జ్యోతి డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూర్ జనవరి 24ప్రజా జ్యోతి :-** ప్రజా జ్యోతి జాతీయ దినపత్రిక డైరీ ని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తాండూర్ పట్టణంలోని ఆయన నివాసంలో శుక్రవారం రోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో తనదైనా ముద్ర వేసుకున్న జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాజ్యోతి డైరీని ఆవిష్కరించడం సంతోషకరమన్నారు. 18వ వసంతంలోకి అడుగుపెట్టిన ప్రజా జ్యోతి దినపత్రిక ఆదర్శవంతమైన వార్తలు రాస్తూ ముందుకు వెళ్లడం అభినందనీయమన్నారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,కౌన్సిలర్ రామకృష్ణ,ప్రజా జ్యోతి విలేఖరి నర్సిములు, సీనియర్ నాయకుడు పట్లోళ్ళ నర్సిములు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాజు, ఉదయ్ భాస్కర్ రెడ్డి,కాంగ్రెస్ యువ నాయకుడు వెంకటేష్,తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రిల దోపిడీకి అడ్డుకట్ట వెయ్యాలి.

సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ జనవరి 24(ప్రజా జ్యోతి ) :** సరూర్నగర్ కొత్తపేట్ అల్కానందా హాస్పిటల్ లో వెలుగు చూసిన కిడ్నీ రాకెట్ దోపిడీని నిరసిస్తూ నేడు సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఐడిపిఎల్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో మరియు నగరంలో ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటలు ప్రభుత్వాన్ని గాని, ప్రజలను కానీ లెక్కచేయకుండా ప్రతి చిన్న జబ్బుకు కూడా లక్షల రూపాయలు వసూలు చేసుకుంటూ ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేస్తున్న సందర్భాలు నిత్యం మన ముందు కని పిస్తూనే ఉన్నాయని , కానీ ప్రభుత్వము, ప్రభుత్వ అ ధికారులు ఆయా ఆస్పత్రి యాజమాన్యాల యాజమాన్యాలపై ప్రేమను చూ పిస్తూ, మోసపోయిన ప్రజలను పట్టించుకోవట్లేదని , దాని పర్యా వసరమే నేడు సరూర్నగర్ కొత్తపేట్ అలకానంద హాస్పిటల్లో కిడ్నీ దందాల వ్యవహారం వెలుగు చూసిందని,దీనికి ప్రధాన కారణం అధికారుల పర్యవేక్షణ లేకపోవడమేనని సిపిఐ నాయ కులు అన్నారు. కావున ఇప్పటికైనా ప్రజలు కానీ, సంస్థలు కానీ ఆసుపత్రిలో జరిగిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొని వస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని లేకపోతే ఇలాంటి సంఘటనలే పునరావృతం అవుతాయని అన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడాల్సినటువంటి వైద్యులు ఆసుపత్రి యాజమాన్యాలు డబ్బు వ్యామోహంతో వారి విధులను నిర్వర్తించకుండా కేవలం డబ్బులు వసూళ్ల పైన దృష్టి పెడుతున్నారని కావున అన్ని ఆసుపత్రులను ప్రభుత్వం నియంత్రణలోకి తీసుకోవాలని సిపిఐ గా డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో అన్ని ప్రాంతాలలో ప్రైవేట్ ఆస్పత్రిలో చేస్తున్నటువంటి దోపిడీపై సిపిఐ గా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, హరినాథ్,నరసయ్య, ఎమ్మెస్ రెడ్డి, ఇమామ్, వంశీ, సామెల్, యాదగిరి, మహేష్, మజ్జగిరి, కృష్ణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# అపోలో హాస్పిటల్స్ ఫుట్ ఆంకిల్ కేర్ కేంద్రం ప్రారంభం




– ఆర్థోపెడిక్ సేవలకు సమగ్ర పరిష్కారం

– దయాబెటిక్ రోగులకు ప్రత్యేక చికిత్స

**శేరిలింగంపల్లి, జనవరి 24 (ప్రజాజ్యోతి):** అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జూబ్లీ హిల్స్లో ఫుట్ % ఆంకిల్ కేర్ కేంద్రం ప్రారంభమైంది. ఈ కేంద్రం ప్రారంభించడంతో అపోలో ఆరోగ్య రంగంలో మరో ముందడుగు వేసింది. ఈ ఆధునిక కేంద్రం ఫుట్ % ఆంకిల్ సంబంధిత సమస్యలకు ఉన్నత సేవలు, ప్రత్యేక చికిత్సలు అందిస్తూ.. ప్రపంచ స్థాయి ఆర్థోపెడిక్ సంరక్షణను అందించనుంది.ఈ కేంద్రం సమగ్ర ఆర్థోపెడిక్ సంరక్షణ, దయాబెటిక్ రోగుల ప్రత్యేక చికిత్సకు వీలు కల్పించనుంది.ఈ ప్రారంభాన్ని పురస్కరించుకొని జూబ్లీ హిల్స్లోని అపోలో హాస్పిటల్స్ లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ శేషభట్టారు మాట్లాడుతూ రోగులు తరచూ మా వద్దకు చివరి ఆశగా వస్తున్నారన్నారు. మా చికిత్స కేవలం అవయవా లను సంరక్షించడమే కాకుండా, వాటి పని తీరు, కదలికను మెరుగుపరచడం కూడా అన్నారు.ఇది అనేక మంది రోగుల జీవితాలను మారుస్తుందన్నారు. ముఖ్యంగా తీవ్రమైన పాదాల వైకల్యాలు, మధుమేహ నాడీవ్యవస్థ సమస్యల వల్ల అవయవాల కోల్పోయే ప్రమాదంలో ఉన్న రోగులకు, వారి కదలికను పునరుద్ధరించి, జీవన నాణ్యతను మెరుగుపరచడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు.పాదం, మడమ సమస్యలు ఎక్కువశాతం మధుమేహం కారణంగా వస్తున్నాయన్నారు. గత 13 సంవత్సరాలుగా నేను ఆపోలో హాస్పిటల్స్ లో మధుమేహంతో బాధపడుతున్న రోగులకు పాదం పని తీరును కాపాడే లక్ష్యంతో సేవలందిస్తున్నానని చెప్పారు.మధుమేహం కారణంగా నరాలు బలహీనపడటాన్ని న్యూరోపతి,రక్తప్రసరణ తగ్గటాన్ని ఇస్కె మియా ప్రధాన సమస్యలుగా ఉన్నాయన్నారు.నరాలు బలహీన పడినప్పుడు పాదం ఆకారంలో మార్పులు,గాయాలు తదితర సమస్యలు ఎదురవుతాయన్నారు.ఇప్పుడు డాక్టర్ వేణు సహకారంతో ఆక్యూట్ చార్కాట్ డిసీజ్ అనే అధునాతన న్యూరోపతీ చికిత్స అందిస్తున్నామన్నారు.మా బృందంలో న్యూరా లజిస్ట్, వాస్కులర్ స్పెషలిస్టు, పీడియాట్రీ, ఆర్థోపెడిక్ సర్జన్లు వంటి విభాగాల నిపుణులు ఉన్నారన్నారు.అన్ని సేవలను ఒకే చోట సమగ్రంగా అందించడం ద్వారా మధుమేహ రోగులకు సమర్థవంతమైన చికిత్సను అందిస్తున్నామని తెలిపారు.ఇది భారతదేశంలో ఇలాంటి సేవలు అందిస్తున్న ఏకైక కేంద్రం అన్నారు.

# మద్యం సేవించి వాహనం నలిపితే ఇక కటకటాల్లోకి

–తాండూరులో ట్రాఫిక్ రూల్స్ రూల్స్ కఠినతరం

–వెల్లడించిన సీఐ సంతోష్ కుమార్




**తాండూర్ జనవరి 24 ప్రజా జ్యోతి:-** తాండూరులో ట్రాఫిక్ రూల్స్ ను మరింత కఠిన తరం చేనున్నట్లు తాండూరు పట్టణ సిఐ సంతోష్ కుమార్ వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులతో పాటు వాహన లైసెన్సు పత్రాలు లేకపోవడం వంటి వారిపై కేసు నమోదు చేసిన పట్టణ పోలీసులు శుక్రవారం కోర్టు ముందు హాజరు పర్చగా ఇట్టి కేసును పరిశీలించిన జిల్లా అసిస్టెంట్ కలెక్టర్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఉమా హారతి (ఐఏఎస్) ఇద్దరు వ్యక్తులకు ఒకరోజు జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల జరిమానా విధించినట్లు తాండూరు పట్టణ సీఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ తాండూరు పట్టణ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన కరన్ కోట్ గ్రామానికి చెందిన రవి చారి తండ్రి భీమయ్య,మోహన్ తండ్రి నాగేంద్రప్పలకు ఒక రోజు జైలు శిక్ష, రూ 1000 రూపాయల జరిమానా విధించినట్లు చెప్పారు. అదేవిదంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన మరో 9 మందికి కూడ ఒక్కొక్కరికి 1000 రూపాయల జరిమానా విధించారన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ ఇతర ధ్రువ పత్రాలు లేకుండా డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన మరో 9 మందికి ఒక్కొక్కరికి రూ 2500ల రూపాయల జరిమానా విధించగా తోపుడు బండ్లతో ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్న మరో ఇద్దరికీ ఒక్కొక్కరికి రూ 500ల రూపాయల జరిమానా విధించడం జరిగిందని వివరించారు. అంతేకాకుండా ఎవరైనా సరే మద్యం సేవించి వాహనాలు నడిపిన, అలాగే ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించని వారిపైన చట్టరీత్య కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## కేంద్ర మంత్రి కార్యక్రమానికి తరలి వెళ్లిన బిజెపి నాయకులు



**చొప్పదండి, జనవరి 24 (ప్రజా జ్యోతి):** కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో భాగంగా హౌజింగ్ బోర్డ్ కాలనీకి విచ్చేస్తున్న కేంద్ర అర్బన్ డెవలప్మెంట్ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్ అధ్వర్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, మాజీ పట్టణ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండేటి శివశంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికట్ల మల్లేష్, సమరసింహా రెడ్డి, పట్టణ నాయకులు జిట్ట కుమార్, రామకృష్ణ, చల్ల అనూష్, కళ్యాణ్, ప్రశాంత్, ఆదిత్యా, పవన్, సాగర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గీర్వాణి పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం.



**చొప్పదండి ,జనవరి 24 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని గీర్వాణి విద్యాలయంలో జాతీయ బాలికల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ సమాజంలో బాలికల సంరక్షణ హక్కులు, ఆరోగ్యం, విద్యా ,సామాజిక ఎదుగుదలపై అవగాహన కల్పించడం జాతీయ బాలికల దినోత్సవం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఇందిరాగాంధీ మొదటిసారి ప్రధానమంత్రిగా జనవరి 24న ప్రమాణ స్వీకారం చేసిన రోజుకు గుర్తుగా ఈ దినోత్సవం జరుపుకుంటామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత, పాఠశాల కోఆర్డినేటర్ లు కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్ ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన, కీర్తి ప్రియ ,అక్షయ, హైమావతి, సంజన, అనూష, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కి బిజెపి నాయకులు ఘననివాళి.



**సుల్తానాబాద్, జనవరి 24 ( ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ సుల్తానా బాద్ అధ్వర్యంలో బీసీ నాయకులు పెద్దపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కీ.శే. బిరుదు రాజమల్లు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. అనంతరం రాజమల్లు చేసిన సేవలను జ్ఞాపకం గుర్తు చేశారు, ఆర్థికంగా, రాజకీయంగా కష్ట నష్టాలను తట్టుకొని పెద్దపల్లి చరిత్రలో బీసీ నాయకులు పోరాడిన విధానం, తెగింపును సుల్తానాబాద్ కు పేరు ప్రతిష్టలు తీసుకు వచ్చిన తీరును యువకులు భవిష్యత్తు తరాలు ఆదర్శంగా తీసుకొవలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ , ఎనగందుల సతీష్, గజభింకర్ పవన్, చిట్టవేనీ సదయ్య, కందునూరి కుమార్, కొల్లూరి సంతోష్, శేకర్ మాస్టర్, మేండ శంకరయ్య, వేముల శ్రీనివాస్, దేశెట్టి సాయి కుమార్ లు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో "శుక్రవారం సభ"



**చొప్పదండి, జనవరి 24(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామ పరిధిలోని నోముల రాజయ్య పల్లి అంగన్వాడి కేంద్రంలో "శుక్రవారంసభ" నిర్వహించారు. పిల్లలకు పౌష్టికాహారం, గర్భిణీ స్త్రీలు బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మహిళలు వినియోగించుకోవాలన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పిల్లలకు ఆరోగ్య పరీక్షలు, బాలామృతం గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్త మంజుల అంగన్వాడి టీచర్ కడారి సరోజన తదితరులు పాల్గొన్నారు.

## అర్హుల వివరాలు ఆన్ లైన్ లో పకడ్బందీగా నమోదు చేయాలి

### ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

### సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి, ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...





సుల్తానాబాద్ జనవరి 24(ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి, ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న గైనిక్ రూమ్, జనరల్ వర్డ్, ఓపి రూమ్స్, ల్యాబ్ లను కలెక్టర్ పరిశీలించారు. టి- హబ్ కు ప్రతి రోజు ఎన్ని శాంపిల్స్ పంపుతున్నారు, ఫలితాలు ఎంత సేపటిలో వస్తున్నాయి వాటి వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఓపి సమయాల్లో వైద్యులు ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రికి వచ్చే సిబ్బందికి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. సుల్తానాబాద్ ఆసుపత్రి పరిధిలోని కొలనూరు, ఎలిగేడు, గర్రెపల్లి, జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కన్వర్జెన్స్ సమావేశాన్ని నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలని, ఆసుపత్రి ప్రాంగణం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మండలంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించి, జనవరి 26 నుంచి అమలయ్యే నూతన పథకాల లబ్ధిదారుల వివరాలు ఆన్ లైన్ ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. ఆన్ లైన్ లో వివరాల నమోదు ఎటువంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని అన్నారు. గ్రామసభల ద్వారా వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించి అర్హత ఉంటే పథకాల లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక జాబితాలో వచ్చిన అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, పాల్గొన్నారు.


## ప్రజా ఆదరణ పొందిన మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు విగ్రహావిష్కరణ



### అధిక సంఖ్యలో పాల్గొన్న అభిమానులు నాయకులు కార్యకర్తలు

**సుల్తానాబాద్ జనవరి 24(ప్రజా జ్యోతి) :** ప్రజల ఆదరణ అభిమానం పొందిన మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు కాంస్య విగ్రహాన్ని సుల్తానాబాద్ పట్టణంలోని మున్సిపల్ చౌరస్తా వద్ద పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని శుక్రవారం తన కుటుంబ సభ్యులతో కలిసి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు తో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు అనంతరం వారి సేవలను గుర్తుకు చేసి ఘన నివాళులు అర్పించారు

మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు స్వర్గీయ బిరుదు రాజమల్లు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని అనంతరం స్థానిక సాయిరాం గార్డెన్ లో ఏర్పాటు చేసిన సంతాప వర్ధంతి సభలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు,, మాజీ ఎమ్మెల్యేలు చందుపట్ల రాంరెడ్డి, కోరుకంటి చందర్ గార్లతో, కాంగ్రెస్ నాయకులతో బిరుదు కుటుంబ సభ్యులతో కలిసి బిరుదు రాజమల్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ నాలుగు సార్లు ఎమ్మెల్యే గా పనిచేస్తే ఎంత ఆదరణ ఉంటుందో ఒక్కసారి మాత్రమే ఎమ్మెల్యేగా ఉన్న రాజమల్లుకు అంత ప్రజాదరణ ఉండటం ఆయన వ్యక్తిత్వానికి అద్దం పడుతుందన్నారు. రాజమల్లు రాజకీయంగా ఎన్నో ఒడిదొడుగులకు గురైనప్పటికీ మొక్కవోని ధైర్యంతో నిలబడి కడదాకా ప్రజల్లో ప్రజల మనిషిగా రాణించాడని గుర్తుకు చేశారు. ఆయన మన మధ్య లేకున్నా ఆయన ఆలోచనలను అనుసరిస్తామన్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మాజీ పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ



చైర్మన్ , సుల్తానాబాద్ మార్కెట్ కమిటీల చైర్మన్ లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, కార్యక్రమ ఆహ్వాన కమిటీ సభ్యులు గోపగాని సారయ్య గౌడ్, సాయిరి మహేందర్, ముస్త్యాల రవీందర్, కోఆర్డినేటర్ కందుకూరి ప్రకాష్ రావు, మరియు సయ్యద్ మస్రత్, ఉప్పు రాజు, నూగిళ్ళ మల్లయ్య, ఆకుల నర్సయ్య,దానాయక్ దామోదర్ రావు,చిలుక సతీష్, వేగోళం అబ్బాయ్య గౌడ్ సమా రాజేశ్వర్ రెడ్డి, గజనవేణి సదయ్య, , బొజ్జ శ్రీనివాస్, కడర్ల శ్రీనివాస్, తో పాటు అభిమానులు కార్యకర్తలు పలువురు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ఐపీఎస్ పాఠశాల విద్యార్థికి అభినందన...

**సుల్తానాబాద్, జనవరి 24 ( ప్రజా జ్యోతి) :** జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన ఐపిఎస్ పాఠశాల విద్యార్థిని అభినందించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు,ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు. ఇటీవల హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ టేబుల్ టెన్నిస్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు సుల్తానాబాద్ పట్టణంలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఏడవ తరగతి చదువుతున్న ఎం సంప్రీత్ ఎంపికయ్యాడు. ఫిబ్రవరి మధ్యప్రదేశ్ ఇండోర్ లో జరిగే జాతీయస్థాయి పోటీలలో తెలంగాణ నుంచి సంప్రీత్ పాల్గొననున్నాడు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థి, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు కోడం అజయ్,ప్రధాన కార్యదర్శి బొల్లి సత్యనారాయణ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీని కలవగా ఎమ్మెల్యే విజయ రమణారావు, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు విద్యార్థిని సంప్రీత్ ను అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు



జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, అసోసియేషన్ ఉపాధ్యక్షులు పల్ల సురేష్, కోశాధికారి గోపికృష్ణ, సహాయ కార్యదర్శి ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం



### - రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**మల్లాపూర్ జనవరి 24,ప్రజాజ్యోతి:** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో గ్రామ సభలు నిర్వహిస్తున్నది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభల్లో భాగంగా శుక్రవారం మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో జువ్వాడి కృష్ణారావు గ్రామసభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఎంపివో జగదీష్,పంచాయతీ కార్యదర్శి అశోక్, ప్రభుత్వ అధికారులు, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బాలసాని ప్రణయ్,విడిసి మాజీ చైర్మన్ కంది బుచ్చిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు చిన్నారెడ్డి, కొత్తపెల్లి రాజేందర్, కొత్తపెల్లి రాజారెడ్డి, గడ్డం లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరండి.




### - ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య విజ్ఞప్తి

**మల్లాపూర్ జనవరి 24,ప్రజాజ్యోతి:** మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే పేద, మధ్య తరగతి విద్యార్థులు చేరాలని, అప్పుడే వారికి న్యాయం జరుగుతుందని మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. మల్లాపూర్ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం అడ్మిషన్ల కోసం మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,కళాశాలలో గ్రంథాలయం,జాతీయ సేవా పథకం,అన్ని సబ్జెక్టులను బోధించే ఉపన్యాసకులు వంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. జిజ్ఞాస,వ్యాస రచన,క్రీడలు,ఉన్నత విద్య తదితర రంగాల్లో విద్యార్థులు కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చారని అన్నారు. విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధి చేయటానికి కళాశాల సిబ్బంది శాయ శక్తులా కృషి చేస్తామని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య స్పష్టంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న,ఉపన్యాసకులు బిల్ల రాజేందం,మనోజ్ కుమార్, గట్టయ్య,అంజయ్య,శ్రీకాంత్, సత్తయ్య తదితరులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ అవగాహన కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, సంతోష్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికి సంక్షేమ పథకాలు అందజేయాలి




**కొడిమ్యాల,జనవరి 24,(ప్రజాజ్యోతి):** అర్హులందరికి సంక్షేమ పథకాలు అందజేయాలని బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు బండ నర్సింహారెడ్డి అన్నాడు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామసభల పేరున కాలయాపన చేయడం తప్ప ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ముందుకెళ్లడం లేదని విమర్శించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరుగ్యారంటీలు చిత్తశుద్ధితో అమలు చేయకుండా ప్రజాపాలన ,గ్రామసభలంటూ ప్రజల దృష్టిని మరల్చేందుకే ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఇప్పటికైనా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం నగరంలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నగరపాలక సంస్థ పరిధి లోని 8వ డివిజన్ లో బల్లెపల్లి నుంచి బాలాపేట వరకు చేపట్టిన రోడ్డు అభివృద్ధి, విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, 3 కోట్ల 95 లక్షలతో బల్లెపల్లి నుంచి బాలాపేట వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టామని, ఇది వైద్య కళాశాలకు ఉపయోగపడుతుందని, రాబోయే రోజులలో అక్కడ కూడా రోడ్డు విస్తరణ పనులు జరుగుతాయని అన్నారు. రోడ్డు విస్తరణ పనుల్లో నివాసాలు కోల్పోయే పేదలకు స్థలం, ఇంటి నిర్మాణం చేసి అందించాలని అన్నారు. నిరుపేదలకు ఇండ్ల స్థలాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గతంలో వచ్చిన వరద పరిస్థితులు పునరావృతం కావద్దని 249 కోట్లతో డ్రైయిన్ పనులు శనివారం నుంచి ప్రారంభిస్తున్నామని, వేసవికాలం లోపు పనులు పూర్తి కావాలని మంత్రి ఆదేశించారు. స్లాటర్ హౌస్ నిర్మాణానికి 8 కోట్ల నిధులు అందుబాటులో ఉన్నాయని, దీనికి అనువైన స్థలాన్ని వెంటనే ఎంపిక చేసి పనులు ప్రారంభించాలని మంత్రి కమీషనర్ కు సూచించారు. సర్దార్ పటేల్ స్టేడియంలో అథ్లెటిక్స్ కోసం మౌళిక వసతుల కల్పనకు 8 కోట్ల 5 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు గణతంత్ర దినోత్సవం నాడు శంకుస్థాపన చేయాలని అన్నారు. ఖమ్మం నగరం పరిధిలో ఉన్న మున్సిపల్ పార్కులను శుభ్రం చేస్తూ, సాయంత్రం ప్రజలు ఆహ్లాదకరంగా గడిపే విధంగా ఏర్పాటు చేసేందుకు కోటి రూపాయలను మంజూరు చేస్తున్నామని, ఈ నిధులను సక్రమంగా వినియోగించాలని



అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ కు రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. వెలుగు మట్ల అర్బన్ పార్క్ లో 5 కోట్లతో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అన్నారు. ఖమ్మం ఖిల్లాకు సంబంధించి రోప్ వే పనులు 30 కోట్లతో చేపట్టామని, వీటికి త్వరగా టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించాలని అన్నారు. మనం చేపట్టే పనులు సకాలంలో పూర్తి కావడంతో పాటు నాణ్యతతో ఉండాలని, 10 కాలాల పాటు ప్రజలకు ఉపయోగపడాలని అన్నారు. రాబోయే 6 నెలల్లో ఖమ్మం పట్టణం రూపు రేఖలు మారిపోయాయనే మంచి పేరు రావాలని, ప్రజలకు అవసరమైన వసతుల కల్పనకు చేసే పనులకు ప్రజా ప్రతినిధులు, ప్రజలు పూర్తిగా సహకరించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి తండాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని అన్నారు. రఘునాథపాలెం మండలంలోని రైతులకు ఖమ్మం నగరంలో అవసరమైన వసతులు కల్పించాలని, రైతుబజార్ లో సౌకర్యాలు కల్పించాలని, ప్రజలకు తాజా కూరగాయలు, పండించిన రైతులకు లాభం జరిగేలా చూడాలని, రైతులు ఆయిల్ పామ్ వేయాలని, మండలంలోని 30 చెరువులు ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా నింపే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, మంత్రి సూచనల ప్రకారం కార్పోరేషన్ లో విలీన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టితో అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. నూతన పథకాల అమలుపై ఈ డివిజన్ లో వార్డు సభ ప్రశాంతంగా జరిగిందని, నూతనంగా వచ్చిన 500 దరఖాస్తులను పరిశీలించి అర్హులైన జాబితాను తయారు చేస్తామని అన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్త తరలింపు వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేశామని, పారిశుద్ధ్య ఇన్స్ పెక్టర్ పని తీరును సైతం పర్యవేక్షిస్తున్నామని అన్నారు. నగర పురపాలక సంస్థ పని తీరు పై సలహాలు, సూచనలు, ఫిర్యాదులు స్వీకరించేందుకు నగరంలో ఒక వేయి ప్రదేశాలలో క్యూఆర్ కోడ్, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఫోన్ నెంబర్ 8333 833 696 ఏర్పాటు చేశామని, వీటికి వచ్చే ఫిర్యాదులను 24 గంటలలో పరిష్కరిస్తామని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఖమ్మం నగరం సరిహద్దుల్లో 7 బౌండరీలను గుర్తించి అక్కడ స్వాగత బోర్డులతో పాటు సిసి కెమేరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రజలకు ఉన్న రెవిన్యూ సమస్యల పరిష్కారం కోసం నగరపాలక సంస్థ కార్యాలయంలో జనవరి 25న శనివారం రోజున ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తున్నామని అవసరమైన వారు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యంపి వద్దిరాజు జన్మదిన వేడుకలు



**ఇల్లందు, జనవరి 24, ప్రజాజ్యోతి:** రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలను శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుడు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ జన్మదిన కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిలివేరు సత్యనారాయణ, లకవత్ దేవిలాల్ నాయక్, ఎస్. రంగనాథ్, దాస్యం ప్రమోద్ కుమార్, అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్, సన. రాజేష్, లలిత్ కుమార్ పాసి, కడగంచి వీరస్వామి, యలమందల వాసు, ఎస్.కె. సర్దార్, సామల రవితేజ, దేరంగుల పోశం, వారా రమేష్, పులిగుండు ఉపేందర్, పరికపల్లి. రవి, పూదూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 28న ఖమ్మంలో జరిగే పి డి ఎస్ యూ విలీన సభను జయప్రదం చేయండి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో స్థానిక లెనిన్ నగర్ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ కార్యాలయంలో ప్రెస్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిడిఎస్యు పి డి ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు పి . మహేష్, బోనగిరి మదు, ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నాయకుడు హరిజ్ఞ మాట్లాడుతూలి గత కొంతకాలంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో విడివిడిగా పనిచేస్తున్న రెండు పీ.డీ.ఎస్.యూ లు ఈనెల 28న ఖమ్మం అంబేద్కర్ భవన్ లో జరిగే విలీన సభ ద్వారా ఐక్యమవుతున్నాయని అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘ చరిత్రలో ఇదొక చారిత్రాత్మకమైన సందర్భం అన్నారు. ఈ ఐక్యత దేశంలో ఉన్న మరిన్ని విప్లవ విద్యార్థి సంఘాల ఐక్యతకు తోడ్పాటున అందిస్తుందన్నారు. దీని ద్వారా దేశవ్యాప్తంగా బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మిస్తామన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం 2020 ను తీసుకొచ్చి పేద విద్యార్థులకు ఉన్నత విద్య ను దూరం చేస్తుందన్నారు. దేశంలో నిరుద్యోగం,అవిద్య, అనారోగ్యం పెరిగిపోయిందని వాపోయారు. యూజీసీ నియమ నిబంధనలను తమకు అనుకూలంగా మార్చుకొని విశ్వవిద్యాలయాల్లో మతోన్మాద శక్తులకు నిలయాలుగా మార్చేందుకు కుట్రలు చేస్తుందన్నారు. బిజెపి పరిపాలిత రాష్ట్రాల్లో పేపర్ లీకేజీలకు పాల్పడి నిరుద్యోగుల గొంతు కోస్తుందన్నారు. ఇటీవలే బీహార్ లో పేపర్ లీకేజీ అయ్యి లక్షలాదిమంది విద్యార్థులు రోడ్లమీదకు వచ్చి ఆందోళన చేశారన్నారు. విద్యార్థులకు బోధించే సిలబస్ లో మూఢనమ్మకాలను ప్రేరేపించే బాణామతి, చేతబడి, జ్యోతిష్యం లాంటి అంశాలను చొప్పిస్తుందన్నారు. మతోన్మాద ఫాసిస్టు రాజ్యాన్ని నిర్మించేందుకు తీవ్రమైన ప్రయత్నం చేస్తుందని విద్యార్థులుగా దీనిని తిప్పి కొట్టాల్సిన తక్షణ కర్తవ్యం నేడు ఉందన్నారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ చిన్న చిన్న సమస్యలను కూడా విద్యా కమిషన్కు ముడి పెట్టడం వల్ల కనీస సౌకర్యాలు లేక ప్రభుత్వ విద్యాసంస్థలు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నాయన్నారు. వేలాది పాఠశాలలను మూసి వేయడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పాలకులు మారిన వారి విధానాలు మారకపోవడం వల్ల విద్యారంగం రోజురోజుకు తీవ్రమైన సమస్యలతోని సుడిగుండంలోకి వెళుతుందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో పిడిఎస్యు బలమైన పోరాటాల నిర్మిస్తుందన్నారు. రెండు విప్లవ సంఘాల ఐక్యత దానికి తోడ్పాటున అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో. PDSU ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ నాయకులు ధనుశ్రీ సాగర్ సంపత్ పవన్ భాను తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయి. ఎమ్మెల్యే కోరం కనకయ్య

- గ్రామసభకు ముఖ్య అతిథిగా హాజరై ఘాటుగా స్పందించిన ఎమ్మెల్యే కోరం
- ప్రజల్లో విశ్వాసం కోల్పోయి మతిభ్రమించే బీ.ఆర్.ఎస్ చిల్లర చేష్టలు
- అభివృద్ధి పథకాలను అడ్డుకోవాలని చూస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు
- 100కు పైగా కళ్యాల లక్ష్మీ చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి,జనవరి24,ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో విడుదల చేసిన మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంచల నిర్ణయాత్మకథలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఐదున్నర లక్షల మంది నిరుపేదలకు మొదటి దఫాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా శుక్రవారం టేకులపల్లి మండల కేంద్రంలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్నిఉద్దేశించి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం రావణ కాష్టంలామారిందని ,ప్రజాపాలన గాలికి వదిలి అక్రమార్జనే ధ్యేయంగా బీఆర్ ఎస్ నేతల పాలన సాగిందని వారు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారంటీ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుంటే జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల చిల్లర మల్లర ఘర్షణలు చేస్తూ,తమ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని వారు ఆరోపించారు. పేదలకు అందించే అభివృద్ధి,సంక్షేమ పథకాలను అడ్డుకోవాలని చూసే వారిని ఉపేక్షించేది లేదని వారు అన్నారు. గొడవలు జరిగిన చోట్ల టిఆర్ఎస్ వాళ్ళు ఉద్దేశ పూర్వకంగా చేసినవేనని ఆరోపించారు. గతంలో ఎంఎల్ఏలు చెప్పిన వాళ్ళకే పథకాలు వచ్చేవన్నారు. తమ ప్రజా ప్రభు త్వం లో గ్రామ సభల్లోనే ప్రజల సమక్షం లో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. ప్రజాసా ్వమ్యబద్ధంగా లబ్ధిదారులను గుర్తిస్తుంటే కావాలనే టిఆర్ఎస్ రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో ఓట్లప్పుడే పథకాలు అరకొరగా ఇచ్చేవారని, కానీ ప్రజా అవసరాలు, ఆర్థిక వనరులను బట్టి పథకాలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే కోరం పేర్కొ న్నారు. అనంతరం మండల తహశీల్దార్ నాగ భవాని తో కలిసి మండల వ్యాప్తంగా సుమారు వంద మందికి పైగా లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ తాటి పాముల సురేష్, బోడు సబ్ ఇన్స్ స్పెక్టర్ శ్రీకాంత్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్,మండల పార్టీ అధ్యక్షుడు భూక్యా దేవా నాయక్,జిల్లా మహిళా నాయకురాలు బండ్ల రజినీ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







## ఘనంగా వద్దిరాజు జన్మదిన వేడుకలు.



**సత్తుపల్లి జనవరి24 ప్రజా జ్యోతి. :** ప్రముఖ పారిశ్రామికవేత్త గాయత్రీ రవి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలను పట్టణంలో బి.ఆర్.ఎస్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రింగ్ సెంటర్లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్, మాధురి మధు, అమరవరపు కృష్ణారావు, నడ్డి ఆనందరావు ,అద్దంకి అనిల్, చాంద్ పాషా, సూరిబాబు, గాదె సురేష్, యాస రాంబాబు, యాకుబ్ పాషా, మిద్దె శ్రీను,దావూద్, శివ,పెద్దిరెడ్డి పురుషోత్తం,సుంకర వాసు,ఆళ్ల నరేష్ ,రామిశెట్టి కృష్ణ ,తోకల సురేష్ గొట్టిపల్ల రంగారావు. తూత జగన్మోహన్రావు.,వి.బాబు,Sk.బాబు, రామిశెట్టి కృష్ణ, వినుకొండ వెంకటేశ్వరరావు, తదితరులున్నారు.

## తుంబూరు కుటుంబానికి మట్టా నివాళి.



**సత్తుపల్లి జనవరి24 ప్రజా జ్యోతి.:** మండల పరిధిలోని సదాశివునిపేట గ్రామానికి చెందిన తుంబూరు ప్రతాపరెడ్డి వారి సతీమణి భారతి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శుక్రవారం వారి స్వగృహానికి వెళ్లి,ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. సానుభూతి వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, తుంబూరు మహేశ్వర్ రెడ్డి, మందపాటి రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, తుంబూరు దామోదర్ రెడ్డి, వినుకొండ కృష్ణ, గంద్ర విజయ సారధి రెడ్డి, మురళి రెడ్డి, మట్టా చెన్నారావు, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## డ్రైవర్లను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత సీఐ, ఎం.వి.ఐ.




**సత్తుపల్లి జనవరి24 ప్రజా జ్యోతి.:** డ్రైవర్స్ డే సందర్భంగా సత్తుపల్లి లో డ్రైవర్లకు అవగాహన సదస్సును డిపో మేనేజర్ యు.రాజలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం గ్యారేజీలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం.వి.ఐ జొన్నలగడ్డ శ్రీనివాసరావు, పట్టణ సీఐ టీ కిరణ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లను ప్రతి ఒక్కరు గౌరవించాలని, డ్రైవర్ల అప్రమత్తతోనే ప్రమాదాలు నివారిస్తున్నారని, వారికి సరైన నిద్ర ఉండాలని, వారి విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ మర్యాద పూర్వకంగా మేలగాలని సూచించారు. డ్రైవర్ లందరికీ గులాబీలు అందజేస్తూ డైవర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. డిపోలో గత 20 సంవత్సరాల నుంచి ప్రమాద రహిత డ్రైవర్ గా గుర్తించి అబ్దుల్ గఫార్ ను ఘనంగా అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన మెకానిక్ అమర్నాథ్,శ్రామిక్ మహేంద్ర లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ విజయ,అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సాహితీ,టీఐ సుబ్బారావు, కాంతారావు,బాలస్వామి, ఈ డబ్ల్యూ మెంబర్స్ సైదారెడ్డి,పద్మావతి,ఎడిసిలు సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## సత్తుపల్లి ని అభివృద్ధి చేసి నా ఋణం తీర్చుకున్న చైర్మన్ కూసంపూడి.



**సత్తుపల్లి జనవరి24 ప్రజా జ్యోతి. :** సత్తుపల్లి పట్టణాన్ని సుందరంగా అభివృద్ధి పదంలో,ముందంజలో ఉంచి నా రుణాన్ని తీర్చుకున్నానని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. ఈనెల 27వ తేదీన మున్సిపల్ చైర్మన్ వార్డు కౌన్సిలర్ ల పదవీకాలం ముగియడంతో శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో అభినందన సభను మున్సిపల్ కమిషనర్ రవిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు నాపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించినందుకు,కోట్ల అభివృద్ధితో సత్తుపల్లిని ముందు ఉంచానని, వారి రుణం ఈ విధంగా తీర్చుకున్నానని ఆయన వ్యక్తం చేశారు. కరోనా లాంటి విపత్కర సమయంలోనే ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, ప్రజలకు ప్రాణాలతో పోరాడి సేవలు చేశామని, కరోనా తో చనిపోయిన వారిని అంత్యక్రియలు చేయడానికి కనీసం కుటుంబ సభ్యులు కూడా రాకపోయే సమయంలో, మున్సిపల్ సిబ్బందితో వారి అంత్యక్రియలను పూర్తి చేశామని, ఎంతో గొప్ప పేరు రావాలని రాష్ట్రంలోనే సత్తుపల్లి మున్సిపాలిటీ ప్రథమ స్థానంలో నిలిపినాము అన్నారు. అభివృద్ధి పథంలో సహకరించిన కౌన్సిలర్లకు మున్సిపల్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. అనంతరం కమిషనర్ రవిబాబు ప్రతి ఒక్కరిని ఘనంగా సన్మానించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# గ్రేటర్ ఎన్నికల్లో పట్టు కోసం కసరత్తు
## యువత, మహిళలే లక్ష్యంగా కమలం ప్లాన్




**హైదరాబాద్ :** కాషాయ పార్టీలో నయా జోష్ తీసుకొచ్చేందుకు యువ నాయకులే ప్రధాన ఎజెండాగా.. పార్టీపెద్దలు.. పావులు కదుపుతున్నారనే టాక్ నడుస్తోంది. పరివారులు వేస్తున్న పాచికలు ఎంతవరకూ సక్సెస్ అవుతాయనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత.. తెలంగాణ బీజేపీ నేతలు సరికొత్త వ్యూహాలు రచిస్తున్నారట. పార్టీ బలోపేతం సహా వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ఫ్యూచర్ ప్లాన్‌లో అధిష్టానం నిమగ్నమైందనే టాక్ నడుస్తోంది. స్థానిక సంస్థలు, ఉఊఓఅ ఎన్నికలే టార్గెట్‌గా బీజేపీ అగ్రనేతలు.. ప్రణాళికలు రచిస్తున్నారట. లోక్ సభ ఎన్నికల్లో సత్తా చాటిన కమలం పార్టీ, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లోనూ కొంతవరకు ఓటు బ్యాంకును పెంచుకోగలిగిందని.. ఇప్పుడు సరైన నిర్ణయం తీసుకుంటే విజయావకాశాలు ఎక్కువగా ఉంటాయనే యోచనలో టీబీజేపీ ఉందట. అందుకే.. రెట్టింపు ఉత్సాహం, ప్రణాళికలతో స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారిస్తున్నట్లు సమాచారం.ఎన్నికల్లో సత్తా చాటితే పార్టీని గ్రౌండ్ లెవల్ కు తీసుకెళ్లవచ్చనే ఆలోచనతో పరివారులు స్కెచ్ వేస్తున్నారట. సంస్థాగత ఎన్నికల తరువాత లోకల్ బాడీ ఎన్నికల కమిటీలను ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. గెలిచిన ప్రతినిధులతో పాటు, కొత్తగా ఎన్నిక కాబోతున్న రాష్ట్ర కమిటీ సమన్వయంతో.. స్థానిక ఎన్నికల్లో ఓటు బ్యాంకును గణనీయంగా పెంచాలని కాషాయదళం యోచిస్తోందట. తద్వారా కాంగ్రెస్ దూకుడును ముకుతాడు వేయాలని పరివారులు ప్లాన్ చేస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.రానున్న స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీ కాంగ్రెస్‌ను.. ఎదుర్కొనేందుకు బీజేపీ వ్యూహరచన చేస్తోందట. మేం గెలిచాం.. ఇక మిమ్మల్ని గెలిపించుకుంటామనే నినాదంతో.. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని డిసైడ్ అయినట్లు టాక్ నడుస్తోంది. ఇటీవల రాష్ట్ర కార్యవర్గ సమావేశంలోనూ అధికార పార్టీపై భవిష్యత్ పోరాటాలకు.. 15 అంశాలతో కూడిన రాజకీయ తీర్మానాన్ని ప్రవేశపెట్టారట. గత లోక్ సభ ఎన్నికల ఫలితాల గణాంకాల్ని.. రిపీట్ చేసి అధికార కాంగ్రెస్‌ను ఇరకాటంలో పెట్టాలని తీవ్ర యత్నాలు చేస్తున్నారట. అందులో భాగంగానే .. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీల వైఫల్యాలను జనాల్లోకి తీసుకెళ్లాలని కాషాయదళం భావిస్తోందట. రుణమాఫీ, రైతు భరోసా, ఇతర అంశాలపై ప్రజలకు వివరించేలా యాక్షన్ ప్లాన్ రూపొందించుకునే పనిలో శ్రేణులు ఉన్నట్లు పొలిటికల్ వర్గాల్లో టాక్ నడుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ధీటుగా ఎంపీ స్థానాలు సాధించిన కమలం పార్టీ.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు బ్యాంకును మరింత పెంచుకునేందుకు తీవ్రయత్నాలు చేస్తోందట. ఇప్పటికే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేసిన కమలదళం.. ప్రభుత్వంపై వ్యతిరేకంగా ఉన్న వారిని అక్కున చేర్చుకునే యోచనలో ఉందట. బీజేపీకి అదే ఆయుధంగా మారనుందని.. కాషాయ పరివారులు అంచనా వేస్తున్నారు. అంతేకాదు.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో అధికారం బీజేపీదేనని పదేపదే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారట. అందుకు యువతను టార్గెట్ చేస్తూ.. వారి ద్వారానే పార్టీని బలోపేతం చేసుకునేలా ప్లాన్ చేస్తున్నారట.బీజేపీకి.. కాస్తో, కూస్తో యువత ఆకర్షితులు కాగా.. స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ఆ సంఖ్యను పెంచుకునేలా చూసి.. గెలుపు అవకాశాలపై నేతలు దృష్టి సారిస్తున్నారట. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల నిరసనలు, వారి సమస్యలను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు నానాపాట్లూ పడుతున్నారనే టాక్ నడుస్తోంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న ఏ అంశాన్ని అయినా.. తమ పార్టీ డెవలప్‌మెంట్ కోసం వాడుకునే యోచనలో కమలనాథులు ఉన్నారనే టాక్ బలంగా వినపిస్తోంది.కాషాయపార్టీలో నయా జోష్ తీసుకొచ్చేందుకు కమలనాథులు ప్లాన్ చేస్తున్నారట. అందుకు మహిళలు, యువతకు పెద్ద పీట వేసేందుకు సిద్ధపడుతున్నారనే వార్తలు గుప్పుమంటున్నాయి. సంస్థాగత ఎన్నికలు నిర్వహించుకుంటున్న నేపథ్యంలో.. మండల, జిల్లా అధ్యక్ష పదవుల్లో యువతకు అవకాశం కల్పిస్తూ?తమది అందరి పార్టీ అనే చెప్పుకునేందుకు ప్లాన్ చేస్తున్నారట. ప్రస్తుతం నియమితులవుతున్న వారే.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వరకూ కొనసాగే అవకాశం ఉందనే విధంగా ప్రచారం చేస్తున్నారు. అంతేకాదు.. త్వరలో స్థానిక సంస్థలు, జీహెచ్ఎంసీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని.. గ్రేటర్ పరిధిలో బీజేపీ.. యువతకు పెద్దపేట వేస్తోందట.బల్దియా పీఠంపై కన్నేసిన కాషాయ పార్టీ.. గ్రేటర్ పరిధిలోని ఆరు జిల్లాల్లో 150 డివిజన్లకు ఇప్పటికే అధ్యక్షుల ఎంపిక పూర్తి చేయగా.. మెజారిటీగా యువతకు అవకాశం కల్పించేలా ప్రణాళికలు చేసుకున్నారట. అంతేకాదు మహిళలకు 33 పర్సెంట్ రిజర్వేషన్ ప్రకారం రాష్ట్రంలో 8 నుంచి 10 జిల్లాలకు.. మహిళలను అధ్యక్ష పదవి ఇవ్వాలనే యోచనలో పార్టీ వర్గాలున్నట్టుగా తెలుస్తోంది. గత గ్రేటర్ ఎన్నికల్లో 48 డివిజన్లు కైవసం చేసుకున్న పరివారులు.. ఈసారి మెజారిటీ స్థానాలే లక్ష్యంగా పాచికలు కదిపేందుకు ప్లాన్ చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.గత అసెంబ్లీ ఎన్నికల్లో నగర పరిధిలో గోషామహల్ అసెంబ్లీ స్థానాన్ని కైవసం చేసుకోవడం, పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి, చేవెళ్ల స్థానాల్లో గెలుపొందడంతో పాటు ఊహించని విధంగా ఓట్ల శాతం పెరగడంతో గ్రేటర్ ఎన్నికలపై బీజేపీ ఫోకస్ చేస్తోంది. ఆరు జిల్లాలుగా ఉన్న గ్రేటర్ పరిధిలో జిల్లా అధ్యక్షులు కీలకం కావడంతో కమలం పార్టీ అధ్యక్షుల ఎంపిక అంశంలో ఎలాంటి ఈక్వేషన్స్‌తో? ఎవరికి అధ్యక్ష పదవులు కట్టబెడుతోందనేది ఆసక్తిగా మారింది.

# కాంగ్రెస్‌లో కయ్యాలు

హైదరాబాద్

ర కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్య అంతర్గత పోరు రోజుకోతీరున రచ్చకెక్కుతోంది. ప్రధానంగా పాత, కొత్త నేతల మధ్య సయోధ్య కుదరడం లేదు. సొంతపార్టీకి చెందినవారికి వ్యతిరేకంగా క్యాడర్ రోడ్డెక్కడంతో కాంగ్రె స్ నాయకత్వానికి తలనొప్పిగా మారింది.ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికను కాట శ్రీనివాస్, ఆయన వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మహిపాల్‌రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తల ను వేధించాడని, ఇప్పుడు పార్టీ మారినా బీఆర్ఎస్ వాళ్లకే పెద్దపీట వేస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు.ఏకంగా గూడెం దిష్టి బొమ్మను దగ్ధం చేయడంతో పాటు ఎమ్మె ల్యే క్యాంప్ ఆఫీస్‌కు వెళ్లి దాడి చేయడం వరకు వెళ్లింది. క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫొటో బదులు కేసీఆర్ ఫొటో పెట్టడంపై కాంగ్రెస్ కేడర్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సైతం కేసీఆర్ ఫొటో ఉంటే తప్పేంటని, ఎదురు ప్రశ్నించడంతో పాటు.. ఆఫీస్‌పై దాడికి యత్నించినవారిని జైలుకు పంపుతానని హెచ్చరించారుపంచాయితీ ఎంతకు దారితీస్తుందోనని రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. ఖైరతాబాద్ ఎమ్మె ల్యే దానం నాగేందర్ రాకను ఖైరతాబాద్ కార్పొరేటర్, పీజేఆర్ కూతురు విజయారెడ్డి వ్యతిరేకించారు. అధిష్ఠానం విజయారెడ్డిని బుజ్జగించి దానంను పార్టీలో చేర్చుకుంది. అయితే ఇటీవల హైడ్రా, ఫార్ములా రేసు తదితర విషయాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడటం పార్టీలో చర్చనీయాంశంగా మారింది.రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో పాత, కొత్త నేతల మధ్య తరుచూ గొడవలు జరుగుతున్నాయి. జగిత్యాల నియోజకవర్గంలో వర్గ విభేదాలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గమనే పరిస్థితి నెలకొంది.సంజయ్ రాకను జీవన్‌రెడ్డి వ్యతిరేకించారు. గద్వాలలో ఎమ్మె ల్యే బండ కృష్ణమోహన్‌రెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ సరితా తిరుపతయ్య యాదవ్ వర్గాల మధ్య పొసగడం లేదు. బాన్సువాడ నియోజకవర్గంలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నేత ఏనుగు రవీందర్‌రెడ్డి మధ్య ఈ తరహా పరిస్థితి నెలకొంది.ఏనుగు వర్గం నాయకులు ఏకంగా గాంధీభవన్‌కు వచ్చి నిరసన వ్యక్తం చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో సింగాపురం ఇందిర ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాకను వ్యతిరేకించారు. వెనువెంటనే కడియం శ్రీహరి కూతరు కావ్యకు వరంగల్ ఎంపీ టికెట్ ఇవ్వడాన్ని స్థానిక కాంగ్రెస్ శ్రేణులు ఇంకా జీర్ణించుకోలేకపోతున్నాయి. పటాన్‌చెరు కాంగ్రెస్‌లో జరిగిన వర్గ విభేదాలపై వాస్తవాలు తెలుసుకునేందుకు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ విచారణ కమిటీ వేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పీసీసీ ఉపాధ్యక్షుడు ఎంఆర్‌జీ వినోద్‌రెడ్డి కమిటీలో ఉన్నారు. వీరు నియోజకవర్గంలో పర్యటించి.. అక్కడి నాయకుల మధ్య జరిగిన గొడవ, పార్టీ శ్రేణుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకొని పీసీసీకి నివేదిక ఇవ్వనున్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో అంతర్గత పోరు నేపథ్యంలో గాంధీభవన్‌లో పోలీసుల పహారా పెంచారు. ఏ వర్గం ఎప్పుడొచ్చి ఆందోళన చేస్తారో తెలియని పరిస్థితి నెలకొనడంతో పోలీసు బందోబస్తు మరింత పెంచినట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితం యూత్ కాంగ్రెస్ నాయకుల మధ్య జరిగిన ఘర్షణ, అంతకు ముందు బీజేపీ శ్రేణులు గాంధీభవన్ ముట్టడి యత్నంతో గాంధీభవన్‌కు భద్రత మరింత పెంచారు.



## హృదయాన్ని తాకే లవ్ మెలోడీ హైలెస్సో హైలెస్సా

యువ సామ్రాట్ నాగచైతన్య మోస్ట్ ఎవైటెడ్ లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'తండేల్'. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మించారు. మొదటి రెండు పాటలు బుజ్జి తల్లి, నమో నమః శివాయకు అద్భుతమైన స్పందన వచ్చిన తర్వాత మేకర్స్ రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ స్వరపరిచిన థర్డ్ సింగిల్ హైలెస్సో హైలెస్సాను విడుదల చేశారు.





## కన్నప్పలో ప్రభాస్ ఇంట్రో సాంగ్

మంచు విష్ణు తన డ్రీమ్ ప్రాజెక్టుగా కన్నప్ప సినిమాను తెరకెక్కిస్తున్నాడు. మహా భారతం సీరియల్ ఫేమ్ ముఖేష్ కుమార్ సింగ్ ఈ సినిమాకు దర్శకత్వ వహిస్తున్నారు. అవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్మాత్మకంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్ప మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమా పై ఇప్పటికే మంచి అంచనాలు ఏర్పడ్డాయి. మరోవైపు ఈ మూవీకి సంబంధించి వరుసగా అప్డేట్స్ వస్తున్నాయి. మంచు విష్ణు, మోహన్ బాబుతో పాటు మోహన్ లాల్, ప్రభాస్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్, మోహన్ బాబు, శరత్ కుమార్, మధుబాల, ముఖేష్ రిషి, కరుణాస్, యోగి బాబు, బ్రహ్మానందం, సప్తగిరి రఘు బాబు, ఐశ్వర్య రాజేష్, దేవరాజ్, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా (విష్ణు కూతుళ్లు) ఇలా భారీ తారగణంతో ఈ మూవీ తెరకెక్కుతోంది. ఈ సినిమాలో ప్రభాస్ నటిస్తున్నాడన్న వార్త బయటకు రావడంతో డార్లింగ్ అభిమానుల్లో అంచనాలు తారాస్థాయికి చేరాయి. ఇక ఈ సినిమాలో ప్రభాస్ ఎలాంటి పాత్రలో కనిపిస్తాడని అభిమానులు ఇప్పటికే సోషల్ మీడియాలో చర్చించుకుంటున్నారు. కాగా ప్రభాస్ శివుడి పాత్రలో కనిపిస్తాడని వార్తలు వచ్చాయి. కానీ ఆతర్వాత శివుడు పాత్రలో బాలీవుడ్ హీరో అక్షయ్ కుమార్ నటిస్తున్నాడని అనౌన్స్ చేశారు. తాజాగా పరమ శివుడుగా నటిస్తున్నాడని ప్రకటించారు. అలాగే అక్షయ్ లుక్ ను కూడా రిలీజ్ చేశారు.



## ఆస్కార్ బరిలో ప్రియాంక చోప్రా సినిమా

సినిమా రంగంలో ఆస్కార్ పురస్కారాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పరిగణిస్తారు. వీటిని అందుకోవాలని నటీనటులందరూ కలలు కంటారు. అలా 2025 ఆస్కార్ అవార్డుల కోసం పోటీ పడుతున్న చిత్రాల జాబితాను అకాడమీ ప్రకటించింది. ఇందులో ఓ భారతీయ సినిమా కూడా ఉండడం విశేషం. కొద్ది రోజుల క్రితం లాస్ ఏంజిల్స్‌లో అగ్నిప్రమాదాల కారణంగా ఆస్కార్ నామినేషన్లు వాయిదా పడ్డాయి. అయితే ఎట్టకేలకు గురువారం (జనవరి 23వ తేదీ) సాయంత్రం 7 గంటలకు నామినేటెడ్ చిత్రాల జాబితాను అకాడమీ ప్రకటించింది. ఇందులో ఓ భారతీయ చిత్రం ఆస్కార్‌కు నామినేట్ అయింది. ఈ చిత్రం పేరు అనూజ. గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా, గునీత్ మోంగాతో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించడం విశేషం. ఈ చిత్రం లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ కేటగిరీలో ఆస్కార్ పోటీలో నిలిచింది. 'అనుజ' సినిమాలో 9 ఏళ్ల బాలిక కథను చూపించారు. ఈ చిత్రానికి ఆడమ్ జె. గ్రేవ్స్ వహించారు. ఇది ఇండియన్-అమెరికన్ సినిమా. న్యూఢిల్లీలోని బట్టల మిల్లులో తన సోదరితో కలిసి పని చేసే తొమ్మిదేళ్ల అమ్మాయి అనూజ స్టోరీతో రూపొందించారు. బోర్డింగ్ స్కూల్లో చేరి, బాగా చదువుకోవాలని తపించే అనూజ చిన్న వయసులోనే కుటుంబ భారాన్ని మోయాల్సి వస్తుంది. రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితిలో ఉన్న అనూజ బోర్డింగ్ స్కూల్లో చేరిందా? తన కలను నెరవేర్చుకోవడానికి ఆమె ఏం చేసింది? ఈ క్రమంలో ఆమెకు ఎదురైన సమస్యలేంటి? అనేది అనూజ మూవీలో చూపించారు. కాగా అనూజ చిత్రంలో 9 ఏళ్ల సజ్దా పఠాన్ 'అనుజ' పాత్రను పోషించింది. సజ్దా గతంలో 2023లో వచ్చిన 'ది బ్రెడ్' చిత్రంలో కూడా నటించింది. అలా అనన్య షాన్‌భాగ్ 'అనుజ' సినిమాలో సజ్దా పఠాన్‌కి అక్కగా నటించింది. ఇది కాకుండా, ఈ షార్ట్ ఫిల్మ్‌లో నగేష్ భోంస్లే, గుల్షన్ వాలియా కూడా నటించారు. 'అనూజ' ఇప్పటి వరకు న్యూయార్క్ షార్ట్స్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 2024, హాలీవుడ్ షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బెస్ట్ లైవ్ ఇన్ యాక్షన్ ఫిల్మ్, మోంట్ క్లైర్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో అవార్డులను గెలుచుకుంది. ఇప్పుడు ఏకంగా ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డులకు నామినేట్ అయ్యింది. దీంతో చిత్ర బృందం సంతోషంలో మునిగి తేలుతోంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967